RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

రైతు స్వరాజ్యం
సాగుకు జీవం
రైతుకు ఊతం
నేడు సీతారామ ప్రాజెక్ట్ పంపుల ప్రారంభం
నేడు రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ
మాటిచ్చాం.. నిలబెట్టుకున్నాం..
ఇది చరిత్ర ఎరుగని సాయం - మన రైతన్నల శ్రమకు న్యాయం

15 సెప్టెంబర్ 2024 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:90

తెలంగాణ ప్రదేశ్
కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా
శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ (ఎమ్మెల్సీ) గారు
బాధ్యతల స్వీకరణ.

సెప్టెంబర్ 15, 2024
మధ్యాహ్నం 2:00 గంటలకు
గాంధీభవన్ - హైదరాబాద్

బి.సతీష్‌గౌడ్
కాంగ్రెస్ సీనియర్ నాయకులు

డా॥ అర్వపల్లీ శ్రీనివాస్ వంజరి
కాంగ్రెస్ సీనియర్ నాయకులు

ప్రజాబలం

15 సెప్టెంబర్ 2024 ఆదివారం

అక్రమ నిర్బంధానికి పరిహారం లేదా?

చెయ్యని నేరానికి 10 ఏళ్ల జైలు శిక్ష అనుభవించిన వ్యక్తికి అమెరికాలోని చికాగో కోర్టు, 50 మిలియన్ డాలర్ల (రూ.419.96 కోట్ల) నష్టపరిహారం చెల్లించాలని సంచలన తీర్పు ఇచ్చింది. అమెరికా ఫెడరల్ కోర్టుతో సమానమైన న్యాయ సమీక్షాధికారం కలిగిన మన సుప్రీంకోర్టు కూడా గతంలో కొంతకాలం శిక్ష అనుభవించిన తరువాత కోర్టు విచారణలో నిర్దోషులుగా పేర్కొంటూ కొందరిని విడుదల చేసిన ఉదంతాలు చాలానే ఉన్నాయి. అయితే అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పును మన సుప్రీంకోర్టు, హైకోర్టులు కూడా ఆదర్శంగా తీసుకొని నిందితుల పట్ల మానవతా దృష్టితో కేసులు సత్వరంగా విచారించాలి. సుదీర్ఘ కాలం జైల్లో మగ్గుతున్న వారికి స్వేచ్ఛ కల్పించాలి. 19 ఏళ్ల వ్యక్తిని హత్యచేశాడన్న అభియోగంపై 'మార్సెల్ బ్రౌన్'ను 2008లో పోలీసుల అరెస్టు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు... అతడిని దోషిగా నిర్ధారిస్తూ 35ఏళ్ల పాటు జైలుశిక్ష విధించింది. అయితే బ్రౌన్‌తో పోలీసులు బలవంతంగా నేరం ఒప్పించారని... అలాగే కల్పిత సాక్షాలు సృష్టించారని 2018లో అతడి న్యాయవాదులు కోర్టుకు సాక్షాలు సమర్పించారు. దీంతో బ్రౌన్‌పై నమోదైన కేసును కొట్టి వేసిన కోర్టు... అతడిని విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే తనకు జరిగిన అన్యాయంపై బ్రౌన్ షికాగో ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 'తప్పుడు కేసులో బ్రౌన్‌ను అరెస్టు చేసినందుకు 10 మిలియన్ డాలర్లు, 10 ఏళ్ల పాటు జైలు శిక్షతో మగ్గేలా చేసినందుకు 40 మిలియన్ డాలర్లు నష్టపరిహారం అతనికి చెల్లించాలని ఆదేశించింది. ఇలాంటి సంచలనాత్మక తీర్పు ఇచ్చినందుకు షికాగో ఫెడరల్ కోర్టు న్యాయమూర్తులను, అక్కడి న్యాయవాదులను అందరూ అభినందించాలి. తప్పుడు కేసులో ఇరికించినందుకు అక్కడి పోలీసులకు లేదా ఇతర విచారణాధికారులకు డిపార్టుమెంట్ పరంగా ఎలాంటి శిక్షలు విధించారో సమాచారం వెల్లడి కాలేదు. మన దేశంలో ప్రొఫెసర్ సాయిబాబాను సుమారు పదేళ్లు జైల్లో నిర్భందించారు. ఆయన అండ సెల్‌లో అనేక బాధలు అనుభవించారు. ఆయన సుమారు 80 శాతానికి పైగా వికలాంగుడు. తన నిత్య కాలకృత్యాలు తీర్చుకోవటానికి కూడా కనీసం ఇద్దరు లేదా ముగ్గురి సహాయం కావాలి. తన వీల్ చైర్ కూడా పట్టని అతి ఇరుకైన అండ సెల్‌లో ఆయన్ని నిర్బంధించారు. బయట ప్రపంచంతో సంబంధం లేకుండా ఒంటరిగా సెల్‌లో నరకయాతన అనుభవించాడు. ఆయనకు కొవిడ్ సమయంలో కూడా బెయిల్ ఇవ్వలేదు. నిత్యం వాడే మందులు సైతం ఇవ్వలేదు. కొడుకు జైలుపాలు అయితే తల్లడిల్లిన ఆయన తల్లి మనాదితో చనిపోయింది. అయితే కన్న తల్లిని చివరిసారి చూపేందుకు కూడా పోలీసులు ఆయనను అనుమతించలేదు. ఈ అక్రమ అరెస్ట్ వల్ల తన ఇంగ్లిష్ ప్రొఫెసర్ ఉద్యోగం ఊడింది. కుటుంబం ఆర్థికంగా చితికి పోయింది. తాను అనుభవించిన జైలు బాధలు, కష్టాలు ఇటీవల మీడియాకు స్వయంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రొఫెసర్ సాయిబాబా చెప్పారు. పదేళ్ల తర్వాత సుప్రీంకోర్టు తీర్పుతో ఆయన నిర్దోషిగా బయట పడ్డారు. అలాగే విప్లవ రచయిత వరవరరావుపై అనేక కేసులు పోలీసులు పెట్టారు. బెయిల్ వస్తే తిరిగి మరోకేసులో ఆయనను ఇరికించి, నిర్బందించడం షరా మాములుగా మారింది. ఇలా అక్రమంగా ఇరికించిన ఎంతోమంది విచారణను ఎదుర్కొంటూ జైళ్లలోనే మరణించారు. విచారణ పూర్తికావడానికి చాలా సమయం పడుతుంది. అంతకాలం వారు జైలులో మగ్గా ల్సిందే. సంవత్సరాల శిక్ష తర్వాత కోర్టులు నిర్దోషులుగా ప్రకటిస్తే.. వారు అనుభవించిన భౌతిక యాతనకు, మనోవేదనకు, కుటుంబం పొందిన మాన, అవమానాలకు, కోల్పోయిన విలువైన స్వేచ్ఛకు జవాబుదారీతనం ఎవరు వహిస్తారు? కొన్నిసార్లు నేరం చేస్తే పడవలసిన శిక్షాకాలం కంటే ఎక్కువ కాలం జైలు నిర్భంధాన్ని ఎదుర్కో వలసి వస్తుంది. అసలు ఏ కేసుల్లో పోలీసులు ఎందుకు అరెస్టు చేశారో...ఏ కేసులు తమపై పోలీసులు బనాయించారో తెలియని అనేక మంది నిరక్షరాస్యులు, పేద గరిజనులు, దళితులు పడే అగచాట్లు చెప్పలేము. ఎన్నో ఏళ్ల తరువాత నిర్దోషులుగా కోర్టులు తుది తీర్పు వెలువడే నాటికి వారు కోల్పోయిన జీవితం తిరిగిరాదు. ఇప్పటికీ ఎంతోమందిపై విచారణకు రాని లక్షలాది కేసులు వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్నాయి. ఎప్పటికీ ఆ కేసులు పరిష్కారం అవుతాయో ఎవరూ చెప్పలేరు. పోలీసులు, దర్యాప్తు సంస్థలు శాస్త్రీయ పద్ధతుల్లో విచారణ జరపడం లేదు. చట్ట వ్యతిరేకంగా నిందితులను కొట్టి, హింసించి, చార్జిషీట్లపై సంతకాలు తీసుకుని అభియోగాలు మోపుతున్నారు. ఇలా అక్రమంగా ఇరికించిన కేసుల్లో ఒక కోర్టు బెయిల్ ఇస్తే మరో కేసులో బెయిల్‌ను నిరాకరించి నిందితుడిని సుదీర్ఘంగా బంధిస్తున్నారు. ఇలాంటి సంస్కృతికి స్వస్తి చెప్పాలి.గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వ లోపాలను విమర్శించినందుకు, అనేక మంది కవులను, కళాకారులను, సంపాదకులను, జర్నలిస్టులను ఈడీ, సీబీఐ, ఐటీ మొదలైన కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడి చేసి, సోదాలు జరిపి అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) 2014-2024 మధ్యకాలంలో మనీ లాండరింగ్ చట్టం క్రింద మొత్తం 5,297 కేసులు పెట్టింది. అయితే అందులో సాక్షాధారాలతో రుజువైనవి కేవలం 40 మాత్రమే. అంటే ఈడీ సక్సెస్ రేటు కనీసం 1 శాతం కూడా లేదు. ఈ డేటాను కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్‌కు సమర్పించింది. ఇదే విషయంపై ఈడీ పనితీరుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు కూడా చేసింది. అందుకే రాజకీయ ప్రేరణలతో అక్రమ కేసులు పెట్టే పోలీసు అధికారులకు శిక్షలు విధించాలి. పౌర హక్కులు, మానవ హక్కులకు న్యాయస్థానమే రక్షణ కల్పించాలి. విచారణ జరగకుండా కేసులు వాయిదా పడేటట్లు జాప్యం చేసేందుకు పరస్పరం సహకరించుకొనే పోలీసులకు, న్యాయవాదులకు కూడా కోర్టులు శిక్షలు వేయాలి.

కదులుతున్న రైలులో బాలికపై రైల్వే ఉద్యోగి అత్యాచారం

అతన్ని కొట్టి చంపిన ప్రయాణికులు

కాన్పూర్ సెప్టెంబర్ 14 కదులుతున్న రైలులో బాలికపై రైల్వే ఉద్యోగి అత్యాచారం చేయడంతో అతడిని ప్రయాణికులు కొట్టి చంపిన సంఘటన బిహార్ నుంచి ఢిల్లీ వెళ్తున్న హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. బిహార్ రాష్ట్రానికి చెందిన ఓ కుటుంబం ఢిల్లీకి వెళ్లేందుకు హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్నారు. ఆ కుటుంబం జనరల్ టికెట్లు తీసుకుంది. టిటిఇ అనుమతి ఇవ్వడంతో ఎసి కోచ్-డిలో బాలిక కుటుంబం కూర్చుంది. బాలిక తన తల్లితో కలిసి వాష్‌రూమ్‌కు వెళ్లింది. బాలిక ఒంటరిగా కనిపించడంతో అటెండెంట్ ప్రశాంత్ కుమార్ ఆమెపై అత్యాచారం చేశాడు. బాలిక ఏడ్చుకుంటూ వెళ్లి తన తల్లికి జరిగిన విషయం చెప్పింది. ప్రయాణికులు, ఆ కుటుంబం కలిసి ప్రశాంత్‌పై దాడి చేయడంతో స్పృహ తప్పిపడిపోయాడు. గురువారం తెల్లవారుజామున రైలు కాన్పూర్‌కు చేరుకోగానే జిఆర్‌పి సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే ప్రశాంత్‌ను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయాడని నిర్ధారించారు.

గణనాథుడి దగ్గరకు పెద్ద ఎత్తున భక్తులు

హైదరాబాద్, సెప్టెంబర్ 14 వరుస సెలవులు కావడంతో ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు శనివారం ఉదయం నుంచి భక్తులు భారీ తరలివస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లో జనసంద్రంగా మారాయి. ఈ క్రమంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్‌లో భక్తులను త్వరగా దర్శనం చేయించి ముందుకు కదిలిస్తున్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తున్నారు. అటు, ఆకతాయిల నుంచి మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేశారు. అటు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.అటు, ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ భక్తులతో కిటకిటలాడుతోంది. ఎల్బీనగర్, మియాపూర్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో మెట్రో స్టేషన్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఈ క్రమంలో మెట్రో అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టికెట్ కౌంటర్లు, ఎగ్జిట్ గేట్ల వద్ద రద్దీ పెరగకుండా చర్యలు చేపట్టారు. ప్రయాణికులను క్యూఆర్ కోడ్ టికెట్లు, కార్డు ద్వారా వేర్వేరు లైన్లలో పంపిస్తోంది. స్టేషన్ లోపల ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా ముందస్తుగానే టికెట్లు బుక్ చేసుకోవాలని.. కార్డుల్లో సరిపడా డబ్బులు లేకపోతే ఎంట్రీ స్టేషన్‌లో రీఛార్జ్ చేసుకోవాలని ప్రయాణికులకు సూచిస్తున్నారు. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌లో ఉదయం నుంచీ గంటగంటకూ రద్దీ పెరుగుతుండడంతో మెట్రో యాజమాన్యం అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసింది. గణేశుని దర్శనం కోసం వచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటోంది. టికెట్ కౌంటర్లు, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లతో పాటు ప్లాట్ ఫాం వద్ద భద్రతా సిబ్బంది ప్రయాణికులకు తగిన సూచనలు చేస్తున్నారు.

రామదాస్ సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ మహోత్సవం

-డాక్టర్ దూత రామ కోటేశ్వరావు కి ఘన సన్మానం

-పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నెట్టెం రఘురాం

ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 14 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ దూత రామ కోటేశ్వరావు వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం సన్నిధిలో పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా.దూత రామ కోటేశ్వరావు రచించిన గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి చరితం మరియు శివోహం తోపాటు మోదేపల్లి శీనమ్మ రచించిన శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దివ్య కథనం శ్రీ సాయినాథ సవన మంజరీ నాలుగు పుస్తకాలను మాజీ మంత్రి నెట్టెం రఘురాం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవి దూత రామ కోటేశ్వరావు ని ఘనంగా శాలవాల తో సకుటుంబసమేతంగా సత్కరించారు.ఆయన సాహిత్య రంగంలో ఆధ్యాత్మిక రంగానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిధులుగా కవి రచయిత బంగారు నంది అవార్డు గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు, కవి జర్నలిస్టు తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షులు మోటూరి నారాయణరావు కవి ఇష్టపదుల సృష్టికర్త అడిగోప్పల సదయ్య కవి ముక్కా సత్యనారాయణ కవి రచయిత శీనమ్మ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు డిప్యూటీ కమిషనర్ ఆలయ నిర్వహణ అధికారి లీలా కుమార్ తదితరులు పాల్గొన్నారు

కౌశిక్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారు'

హైదరాబాద్, సెప్టెంబర్ 14, కౌశిక్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని.. ఆయన తీరు మార్చుకోవాలని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై ఆయన మరోసారి స్పందించారు. ఆయనకు పార్టీ ఏమైనా పదవి ఇచ్చిందా.?, తనతో మాట్లాడడానికి బీఆర్ఎస్‌లో ఎవరూ లేరా.? అని ప్రశ్నించారు. ఆంధ్రవాళ్లు అంటూ విద్వేషాలు రెచ్చగొట్టారని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి భాషను కేసీఆర్, హరీష్ సమర్థిస్తే తాను కూడా సమర్థిస్తానని అన్నారు. తాను నోరు జారింది కూడా వాస్తవమేనని పేర్కొన్నారు. అక్రమ సంపాదన అంటూ కౌశిక్ చేసిన ఆరోపణలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. కౌశిక్ వల్ల బీఆర్ఎస్ పార్టీకి కేసీఆర్‌కు మచ్చ వస్తుందని.. అలాంటి వారి వల్లే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని చెప్పారు.కౌశిక్ రెడ్డి మహిళల్ని చులకనగా మాట్లాడడం కరెక్టేనా.? అని గాంధీ నిలదీశారు. అమెరికా నుంచి ఫోన్లో హెచ్చరికలు రావటంతోనే ఈరోజు కౌశిక్ తగ్గి మాట్లాడాడని అన్నారు. హరీష్ తన భాష గురించి మాట్లాడుతున్నారని.. గతంలో ఐఏఎస్, ఐపీఎస్‌లపై ఆయన మాటలను గుర్తు చేసుకోవాలని అన్నారు. తన ఇంటిపై జెండా ఎగురవేయడానికి కౌశిక్ ఎవరని.. ప్రభుత్వాన్ని డిస్ట్రబ్ చేయడానికే ఆయన ప్రయత్నాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా గవర్నర్‌ను అవమానించిన చరిత్ర కౌశిక్‌దని.. చీర, గాజుల గురించి మాట్లాడి తల్లి, చెల్లి, భార్యను అవమానించాడని మండిపడ్డారు. కౌశిక్ రెచ్చగొట్టినందుకే తాను స్పందించాల్సి వచ్చిందని.. ఈటల రాజేందర్ రెండు పోటీ చేయడం వల్లే కౌశిక్ రెడ్డి హుజూరాబాద్‌లో గెలిచాడని అన్నారు.కేసీఆర్ అంటే తనకు ఎప్పటికీ గౌరవమేనని.. మమ్మల్ని ఆదరించి ఆశీర్వదించారని గాంధీ అన్నారు. 'నీ ఇంటికి వస్తా.. కండువా వేసి తీసుకెళ్తా అంటే అర్థమేంటి.?. ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తావా.?. మాపైనే బీఆర్ఎస్ నేతలు దాడి చేశారు. మేము ఒక్కరిపై కూడా దాడి చేయలేదు. నీ ఇంటికి వస్తే ఏం చేశావు.?. రాళ్లు రువ్వి.. పువ్వుల కుండీలు విసిరావు. శేర్లింగంపల్లి ప్రజలకు నా గురించి పూర్తిగా తెలుసు. అందుకే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. నోటికి అదుపులేని మనిషిని ఊరు మీదకు వదిలేశారు. కౌశిక్ రెడ్డి వల్ల కేసీఆర్ గొప్ప మనస్తత్వానికి, గతంలో చేసిన సేవలకు చెడ్డపేరు వస్తుంది.' అని గాంధీ పేర్కొన్నారు.కాగా, కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గురువారం కౌశిక్ రెడ్డి ఇంటికి గాంధీ వెళ్లి అక్కడే బైఠాయించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. హరీష్ రావు వంటి బీఆర్ఎస్ కీలక నేతల అరెస్టుతో అర్ధరాత్రి వరకూ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం శుక్రవారం కూడా అదే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. ఉదయం గాంధీ నివాసంలో సమావేశం ఉంటుందన్న సమాచారంతో కార్యకర్తలు భారీగా చేరుకోగా అప్రమత్తమైన పోలీసులు వారిని నిలువరించారు. అనంతరం పాడి కౌశిక్ రెడ్డి, గాంధీ ఒకరిపై ఒకరు పరస్పరం విమర్శలు చేసుకున్నారు.

అందుబాటులోకి రానున్న వందే భారత్ కొత్త సిరీస్ ట్రైన్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 14, దేశంలో వందే భారత్ ట్రైన్లకు డిమాండ్ పెరుగుతోంది. ప్రతి రాష్ట్రం తమకు వందేభారత్ ట్రైన్స్ కావాలని కేంద్రం ముందు డిమాండ్లు ఉంచుతోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 55 సర్వీస్ లు అందుబాటులో ఉండగా.. త్వరలో నాలుగు వందేభారత్ లు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే వీటికున్న డిమాండ్ ని బట్టి కోచ్ ల సంఖ్యను పెంచారు. ఇప్పుడు వందే భారత్ కొత్త సిరీస్ 20 కోచ్ ల తో రాబోతోంది. ఇప్పటి వరకు ఉన్న వందేభారత్ ట్రైన్స్ కి 8 లేదా 16 కోచ్ లు ఉంటున్నాయి. వీటి సంఖ్య ఇప్పుడు 20కి పెంచుతున్నారు. కోచ్ ల సంఖ్య పెరిగితే ప్రజలకు మరింత చేరువ కావొచ్చని, మరింతమంది ప్రయాణించే వీలుంటుందని రైల్వే శాఖ అంచనా వేస్తోంది. వందే భారత్ స్టాండర్డ్ వెర్షన్ 16 కోచ్ లతో ఉంటుంది. ఐదేళ్ల క్రితం వందేభారత్ మొదలైంది కూడా ఈ 16 కోచ్ లతోటే. ఆ తర్వాత వందేభారత్ మినీ అంటూ 8 కోచ్ ల ట్రైన్ ని ప్రవేశ పెట్టారు. ఇప్పుడు కోచ్ ల సంఖ్య 20కి పెంచుతూ కొత్త సిరీస్ ని లాంఛ్ చేస్తున్నారు. ఒకేసారి నాలుగు రైళ్లను ప్రారంభించబోతున్నారు. అందులో ఒకటి తెలంగాణ నుంచి నడుస్తుంది. సికింద్రాబాద్?నాగ్‌పూర్ ఆరెంజ్ వందేభారత్ 20 కోచ్ లతో పట్టాలపై పరుగులు తీయడానికి సిద్ధంగా ఉంది. ఈనెల 16న దీన్ని ప్రారంభిస్తారు. చెన్నైలోని ఇంటిగ్రెల్ కోచ్ ఫ్యాక్టరీలో వందే భారత్ ట్రైన్లు తయారవుతున్నాయి. 20కోచ్ లతో నాలుగు కొత్త రైళ్లు తయారు కాగా వాటిలో రెండింటిని ఉత్తర రైల్వే జోన్ కు ఇచ్చారు. తూర్పు రైల్వే జోన్ కు ఒకటి, సెంట్రల్ రైల్వే జోన్ కు మరొకటి కేటాయించారు. హైదరాబాద్ -నాగ్‌పూర్ మధ్య ప్రారంభించాల్సిన కొత్త రైలుని గతంలోనే మంజూరు చేశారు. ప్రస్తుతం 8 కోచ్ లు ఉండే వందే భారత్ రైలులో 530 సీట్లు ఉంటాయి. 16 కోచ్‌ల ట్రైన్ లో 1,128 సీట్లు అందుబాటులో ఉంటాయి. కొత్తగా ప్రవేశపెట్టబోతున్న 20 కోచ్‌ల ట్రైన్ లో అదనంగా మరో 312 సీట్లు ఉంటాయి. అంటే మొత్తం రైలులో ఉన్న సీట్ల సంఖ్య 1,440 అనమాట. దేశవ్యాప్తంగా వందే భారత్ ట్రైన్లకు మంచి గిరాకీ ఉంది. ఈ ట్రైన్ లో వెళ్తే సమయానికి గమ్యస్థానం చేరుకుంటామనే నమ్మకం ప్రయాణికుల్లో ఉంది. చార్జీ ఎక్కువే అయినా సౌకర్యాల పరంగా బాగుంటుంది కాబట్టి అందరూ దీన్నే ప్రిఫర్ చేస్తున్నారు. అందుకే ఆక్యుపెన్సీ రేషియో గరిష్టంగా 130 శాతానికి పెరిగింది. గిరాకీ పెరుగుతోంది కాబట్టే కోచ్ ల సంఖ్యను 20కి పెంచి కొత్త ట్రైన్లు తీసుకొస్తోంది రైల్వే శాఖ. 20 కోచ్ ల ఉంటే కొత్త సిరీస్ వందేభారత్ లో 3 ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ లు ఉంటాయి. 17 ఎకానమీ కోచ్ లు ఉంటాయి. ఇవి ఏసీ చైర్‌కార్ లు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి 2 కొత్త వందేభారత్ లు అందుబాటులోకి వస్తున్నాయి. వీటిని ఈనెల 16న వర్చువల్ గా ప్రారంభిస్తారు. అహ్మదాబాద్ నుంచి ప్రధాని మోదీ వీటిని ప్రారంభిస్తారని తెలుస్తోంది. ఇందులో ఒకటి హైదరాబాద్ నుంచి నాగ్ పూర్ మధ్య నడుస్తుంది. మరో ట్రైన్ విశాఖపట్నం నుంచి ఛత్తీస్ ఘఢ్ లోని దుర్గ్ వరకు వెళ్తుంది. ఈ కొత్త ట్రైన్లు ఎక్కువ కోచ్ లతో వస్తున్నాయి. వీటి సక్సెస్ రేటు ఎలా ఉంటుందో, ఆక్యుపెన్సీ రేషియో ఎలా ఉంటుందో చూడాలి.

10 వేల కోట్లు వీలైనంత తొందరగా అందించండి

హైదరాబాద్, సెప్టెంబర్ 14, రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని.. వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.కాగా, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు.. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్, మోతీ నగర్‌లోని రాజీవ్ గృహకల్పలో ఓ బృందం పర్యటించింది. అటు, రెండో బృందం నగరంలోని దానవాయిగూడెం, తల్లంపాడు - తెల్దారుపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, ప్రకాష్ నగర్‌లో పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేసింది. వరద కారణంగా కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను కేంద్ర బృందం పరిశీలించింది. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,032 కోట్ల నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినగా.. దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు.

RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

15 సెప్టెంబర్ 2024 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:90

ఆగస్టు 15న తెలంగాణలో
రైతు స్వరాజ్యం
సాగుకు జీవం
నేడు సీతారామ ప్రాజెక్ట్ పంపుల ప్రారంభం
రైతుకు ఊతం
నేడు రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ
మాటిచ్చాం.. నిలబెట్టుకున్నాం..
ఇది చరిత్ర ఎరగని సాయం - మన రైతన్నల శ్రమకు న్యాయం

ప్రజల ఆకాంక్షలను చట్టాలుగా మార్చే ప్రభుత్వం మాది

విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే మోడల్ గా నిలబెడతాం.

కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు అన్న వాళ్లకు చంప దెబ్బ కొట్టేలా.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా రాష్ట్రంలో చేస్తున్నాం

సోలార్ పవర్ ద్వారా రాష్ట్రంలోని రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజలకు ఆదాయం సమకూరే లా చర్యలు చేపట్టాం.

పదేళ్లలో లక్ష రూపాయల రుణమాఫీ చేయలేని బిఆర్ఎస్ నేతలు.. రుణమాఫీ పై మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉంది.

రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కు వేయము.

రైతు రుణమాఫీ మాత్రమే కాదు రైతు బీమా, పంటల బీమాకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన భరిస్తుంది.

సాగునీటి ప్రాజెక్టులు చేపట్టినచోట భూ నిర్వాసితులకు అత్యంత ప్రాధాన్యమిచ్చి నిధులు మంజూరు చేస్తున్నాం.. వారిని త్యాగధనులుగా భావిస్తున్నాం.

పెద్దపల్లి జిల్లా ధర్మారం బహిరంగసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మంథని పట్టణం లోని పలు వినాయక మండపాల్లోమంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు

మంథని పెద్దపల్లి జిల్లా మంథని లో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు మున్సిపాలిటీ పరిధిలోని పలు వినాయక మండపాల్లో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గణపతి నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గణపతి నిమర్జనం కార్యక్రమాన్ని కూడా సురక్షితంగా జరుపుకోవాలని గణపతి కమిటీలను ఏర్పాటు చేశాము. గణపతి నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కమిటీలకు సూచించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుంది.

100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను మోసం చేసాడు రేవంత్ రెడ్డి.

ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరి కండువాలు కప్పుతాడు.

పది మంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతారు.

హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైంది.

ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశాము.

దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డి.

బీఆర్ఎస్ పార్టీ తరపున హైకోర్టు జస్టిస్‌కు కృతజ్ఞతలు చెబుతున్నాం.

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు డప్పులు కొట్టండి అని మాట్లాడింది రేవంత్ రెడ్డి.

హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని పీఏసీ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారు.

ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ఎలా చేస్తారు అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారు.

ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదు.

ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా వచ్చారు.

రేపు జరగబోయేది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు?

ముఖ్యమంత్రి ఎక్కడ ఉన్నాడో తెలియదు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇప్పటికైనా చెప్పాలి, ఏ పార్టీలో ఉన్నారో.

గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారు.

నీవంటి పనికిమాలిన ముఖ్యమంత్రులను చూశాం.

పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నాడు.

ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయి.

అధికారం ఎవరికి శాశ్వతం కాదు.

దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలం అయిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిజీపీని డిమాండ్ చేస్తున్నాము.

మా ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం మా వెంట నిలిచారు.

ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారు.

నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి, గాంధీకి రక్షణ కల్పించారు.

గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావు.

హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా నిర్వహించాం.

హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరూ మా వారే.

ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడు ఉండవు.

బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు.

కాంగ్రెస్‌లో ఎందుకు చేరావు? దిక్కుమాలిన %రాజ% పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడిన గాంధీకి సిగ్గు ఉండాలి.

ఒక్కసారి నియోజకవర్గ ప్రజలను అడిగితే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో చెబుతారు.

బిఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం లో డాక్టరేట్ బిఆర్ఎస్‌కే దక్కుతుంది

కెసిఆర్ కూడా ప్రాంతీయతత్వం రెచ్చగొట్టారు

చురకలంటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ సెప్టెంబర్ 14 పార్టీ ఫిరాయింపులను తాము ప్రోత్సహించలేదని ఇందులో డాక్టరేట్ బిఆర్ఎస్‌కే దక్కుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చురకలంటించారు. గాంధీ భవన్ నుంచి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎంఎల్ఎలను తీసుకొని మంత్రి పదవులు ఇచ్చింది మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కాదా? అని ప్రశ్నించారు. బిజెపి-బిఆర్ఎస్ కలిసి తమ ప్రభుత్వాన్ని కూలుస్తామంటున్నాయని మండిపడ్డారు. హైదరాబాద్‌లో ఉన్నవారిపై తాము ఎప్పుడూ వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదని పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, కెసిఆర్ కూడా ప్రాంతీయతత్వం రెచ్చగొట్టారని, బిర్యానీ మాది, పెండ మీది అని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రోళ్లపై బిఆర్ఎస్ ఎంఎల్ఎ మాట్లాడిన వీడియోను కెటిఆర్‌కు పంపుతానన్నారు. ప్రజాప్రతినిదుల ఇళ్లపై దాడులు, భౌతిక దాడులు మంచిది కాదని హితవు పలికారు. హైదరాబాద్ ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్ర ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు? పది నెలలు కూడా ఓపిక పట్టకపోతే అహనం అంటారని పొన్నం ధ్వజమెత్తారు.

నాలుక కోస్తాం... టీ కాంగ్రెస్ నేతల వార్నింగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 14 కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదం సద్దుమణిగినట్టే అనుకున్నారు కానీ ఇప్పుడు మరో రూపంలో రాజకీయాలను షేక్ చేస్తోంది. ఉదయం అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన కేటీఆర్ ఉదయం కౌశిక్‌రెడ్డిని పరామర్శించారు. అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి చేసిన కామెంట్స్ వివాదంపై పెట్రోల్ పోసినట్టు అయింది. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్ర లాగా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షలు రుణమాఫీ అని చెప్పి,రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి కాళ్లు పట్టుకొని మరి కండువాలు కప్పుతారని తీవ్రమైన కామెంట్స్ చేశారు. పది మంది ఎమ్మెల్యేలు పోయారు ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతారని అన్నారు కేటీఆర్. అయితే హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైందన్నారు. ఫిరాయింపులపై స్పీకర్‌ని కలిసి సుప్రీంకోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ ఫిర్యాదు చేసినమన్నారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసిందే కౌశిక్ రెడ్డి అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యాన్ని బతికించే తీర్పు చెప్పిన హైకోర్టు జస్టిస్‌కి బీఆర్ఎస్ పార్టీ తరపున కృతజ్ఞతలు చెప్పారు కేటీఆర్. ఆ తీర్పు వచ్చిన రోజునే అరికెపూడి గాంధీని పీఏసీ చైర్మన్‌గా నియమించారని వివరించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపడి చావు డప్పులు కొట్టండి అని మాట్లాడిన రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కారన్నారు. దాన్ని ప్రశ్నించిన వ్యక్తిపై పోలీసుల అండతో దాడికి దిగారన్నారు. ఇలాంటి గూండాగిరి పదేళ్లలో ఎప్పుడు లేదన్నారు కేటీఆర్. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా వచ్చారన్నారు వివరించారు. చేతగాని ముఖ్యమంత్రి వల్లనే ఇదంతా జరుగుతుందన్నారు. రేపు జరగరానిది జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికైన చెప్పాలన్నారు. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. పనికిమాలిన నాయకుడి రేవంత్ వల్లే ఇలాంటవి జరుగుతున్నాయన్నారు. పైశాచిక ఆనందం కోసమే ఇదంతా రేవంత్ చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఇవన్నీ తిరిగి రేవంత్ కి తిరిగి చుట్టుకుంటాయని హెచ్చరించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డిజిపికి డిమాండ్ చేశారు. తమ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి అర్ధరాత్రి వరకు తిప్పితే తెలంగాణ ప్రజలు వెంట ఉండి కాపాడారన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారని చెప్పుకొచ్చారు. తమ నేతలను హౌజ్ అరెస్ట్ చేసి గాంధీకి రక్షణ కల్పించి కౌశిక్ రెడ్డి ఇంటిపైకి పంపించారన్నారు. ఆయన్నే హౌజ్ అరెస్ట్ చేస్తే ఇలాంటి ఘటనలు జరిగేవి కావు అన్నారు. హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా మెయింటైన్ చేసామన్నారు కేటీఆర్. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరు తమ వారే అన్నారు. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు ఇప్పుడు ఉండవున్నారు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మంత్రులు ఘాటుగా రియాక్ట్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టడం వల్లే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని అన్నారు. అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగానే ఉందన్నారు. ఇన్ని రోజులు అమెరికాలో ఉన్న వ్యక్తి ఇప్పుడు మరోసారి కాంగ్రెస్ నేతలను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి విమర్శించారు. ఇకపై రేవంత్ రెడ్డిని విమర్శిస్తే మాత్రం నాలుకలు కోస్తామంటు ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పోలీసులు ఓ వైపు వినాయ నిమజ్జనం చూస్తూనే ఇలాంటి పొలిటికల్ పంచాయితీల్లోనూ కలగజేసుకోవాల్సి వస్తుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... అసలు ఫిరాయింపులకు ఊతమిచ్చిందే బీఆర్ నాయకులని అన్నారు. మా ప్రభుత్వాన్ని కూల్చేస్తామని పదే పదే కామెంట్స్ చేయడం విరుగుడు చర్యలు చేపట్టాల్సి వచ్చిందన్నారు.

జనసేన గూటకి సామినేని..?

విజయవాడ, సెప్టెంబర్ 14,వైసీపీలో కీలక నేతలు ఒక్కొక్కరుగా తప్పుకుంటున్నారు. ఇప్పటికే మాజీ మంత్రులు ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యేలు మద్దాల గిరి, కిలారి రోశయ్య, పెండెం దొరబాబు రాజీనామాలు చేశారు. ఇక నేడే రేపో మాజీ మంత్రి బాలినేని బైబై చెప్పేస్తారని ఊహాగానాలు వినిపిస్తుండగా, తాజాగా మరో పేరు తెరపైకి వచ్చింది. ఎన్నికల్లో ఓటమి తర్వాత నైరాశ్యంలో కూరుకుపోయిన వైసీపీకి షాక్‌నిస్తూ ఉమ్మడి కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా ఫ్యాన్ పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వంలో విప్‌గా పనిచేసిన ఉదయభాను మంత్రి పదవి రాలేదని చాలా కాలంగా అసంతృప్తితో ఉన్నారంటున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇక పార్టీ కోలుకుంటుందా? లేదా? అన్న టెన్షన్‌తో పక్క చూపులు చూస్తున్నట్లు చెబుతున్నారు. 1999లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఉదయభాను మొత్తం మూడు సార్లు శాసనసభ్యుడిగా సేవలు అందించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌కు అత్యంత సన్నిహితుడైన ఉదయభాను?. వైఎస్ మరణాంతరం వైసీపీలో చేరారు. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి అధినేత జగన్‌తోనే ఉన్నారు. గత ప్రభుత్వంలో జగన్ తనను మంత్రి చేస్తారని ఆశించారు ఉదయభాను. తొలి విడతలో దక్కపోయినా, రెండో విడతలోనైనా మంత్రి పదవి ఇస్తారని కలలు కన్నారట? కానీ, కృష్ణా జిల్లాలో తనకంటే జూనియర్లకు.. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవినిచ్చిన జగన్ తనను పట్టించుకోలేదనే అసంతృప్తిలో కొంతకాలంగా పార్టీపై వ్యతిరేకత పెంచుకున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో కూడా తప్పనిసరి పరిస్థితుల్లో వైసీపీలో కొనసాగి పోటీ చేయాల్సి వచ్చిందంటున్నారు.

ఎన్నికలకు ముందే పార్టీ మారిపోదామనే ఆలోచన చేసినా కుదరలేదని, ఇక ఆలస్యం చేయడం నష్టమనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం జగ్గయ్యపేట నియోజకవర్గ రాజకీయ పరిణామాలు పరిశీలిస్తే? ఉదయభాను వైసీపీని వీడటం ఖాయమనే వాదనే వినిపిస్తోంది. ఆయన ముఖ్య అనుచరులు అంతా వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు. ప్రధానంగా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతోపాటు 18 మంది కౌన్సిలర్లు మంత్రి లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సమయంలో ఉదయభాను కూడా వైసీపీని వీడతారని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వ్యాఖ్యానించారు. దీంతో ఉదయభానుపై ఊహాగానాలకు బలం చేకూరినట్లైంది. ఇక ఉదయభాను నిజంగా వైసీపీని వీడతారా? ఒక వేళ వైసీపీకి బైబై చెప్పేస్తే ఏ పార్టీలో చేరతారనేది ఆసక్తి రేపుతోంది.

టీడీపీలో ఎమ్మెల్యే సీటు ఖాళీ లేకపోవడం, ఆ స్థానంలో బలమైన నేత ఉండటంతో ఉదయభాను ప్రత్యామ్నాయంగా జనసేన వైపు చూస్తున్నట్లు చెబుతున్నారు. మెగాస్టార్ చిరంజీవితో ఉదయభానుకి మంచి సంబంధాలు ఉన్నాయంటున్నారు.

పైగా ఇద్దరూ ఒకే సామాజికవర్గం కావడంతో ఉదయభాను జనసేనలో చేరే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్‌తో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెబుతున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే ఉదయభాను జనసేనలోకి ఎంట్రీ ఇస్తారని అంటున్నారు. ఇక ఆయనకు జనసేనలో సముచిత స్థానం కల్పిస్తారనే టాక్ కూడా వినిపిస్తోంది.

సమర్థుడు, సీనియర్ అన్న కారణంగా ఉదయభానుకు జనసేన ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తారని అంటున్నారు. వైసీపీకి రాజీనామా చేయకుండానే జనసేనలో ఆయనకు పదవులు రిజర్వు కావడం పొలికల్ సర్కిల్స్‌లో చర్చకు దారితీస్తోంది.

ఐపీఎస్ ఆఫీసర్లలో అరెస్ట్ భయం..

నెల్లూరు, సెప్టెంబర్ 14, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం దూకుడు పెంచుతోంది? గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కొందరు అధికారులు, ఐపీఎస్ ఆఫీసర్ల చుట్టూ ఉచ్చు బిగించిన సర్కార్? ఆయా కేసుల్లో నిందితుల అరెస్టు దిశగా అడుగులు వేస్తోంది. అందరూ రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులే కావడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని టెన్షన్ ఎక్కువవుతోంది. ఇంతవరకు టీడీపీ కార్యాలయాలు, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లోనే అరెస్టుల వరకు వెళ్లిన సర్కార్? ఇప్పుడు కుంభకోణాల తుట్టె కదపడంతో ఎవరెవరు అరెస్టు అవుతారనే ఉత్కంఠ పెరుగుతోంది. ముఖ్యంగా లిక్కర్ కేసులో బెవరేజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి.. ఇసుక, మైనింగ్ అక్రమాల్లో గనులశాఖ రిటైర్డ్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి టార్గెట్‌గా అడుగులు వేస్తున్నారు ఏసీబీ అధికారులు. ఇప్పటికే ఈ ఇద్దరిపై కేసులు నమోదు చేయగా, ఏ క్షణమైనా ఇద్దరినీ అరెస్టు చేయొచ్చనే టాక్ వినిపిస్తోంది. ఇసుక మైనింగ్‌లో 2 వేల 500 కోట్ల అవినీతి జరిగిందని వెంకట్‌రెడ్డిపై తాజాగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు? ఆయన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. ప్రస్తుతం వెంకట్‌రెడ్డి ఏసీబీ అధికారుల అదుపులోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయనను అరెస్టు చేసినట్లు అధికారికంగా ఎప్పుడు ప్రకటిస్తారు? అంతవరకు ఆయన వద్ద ఏ కూపీ లాగుతున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు, నేతలు టెన్షన్ పడుతున్నట్లు చెబుతున్నారు. ఇలా అవినీతి కేసుల్లో ఇద్దరు మాజీ ఉన్నతాధికారులను టార్గెట్ చేసిన ప్రభుత్వం.. మరోవైపు బెజవాడ క్రైం స్టోరీపైనా సీరియస్‌గా ఫోకస్ చేసింది. ముంబై నటి కాదంబరి జెత్వానీని వేధింపులకు గురి చేశారని ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్నిపై కేసులు నమోదు చేశారు విజయవాడ పోలీసులు. ఈ కేసులో దిగువస్థాయి అధికారులైన ఇన్‌స్పెక్టర్లు, ఆ కింద స్థాయి అధికారులు అప్రూవర్‌లుగా మారడంతో ముగ్గురు ఐపీఎస్‌లకు వ్యతిరేకంగా పక్కా ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఐపీఎస్‌లపై చర్యలు తీసుకోవాలంటే చాలా ప్రోసీజర్ పాటించాల్సి వుంటుంది. ఆల్ ఇండియా సర్వీసు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా కేంద్రం అనుమతి తీసుకోవాల్సి వుంటుంది. దీంతో ఐపీఎస్‌లకు వ్యతిరేకంగా పక్కా ఆధారాలు సేకరిస్తోందట ప్రభుత్వం. బాధితురాలు కాదంబరి జెత్వాని ఫిర్యాదు తర్వాత కొన్ని ఆధారాలు సేకరించిన పోలీసులు.. మధ్యలో విజయవాడ వరదల వల్ల కొంత బ్రేక్ తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇప్పుడు వరద తగ్గుముఖం పట్టడంతో కేసు దర్యాప్తులో వేగం పెంచినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు బాధితురాలు కాదంబరి జెత్వానీ నుంచి వాంగ్మూలం తీసుకున్న పోలీసులు? ఐపీఎస్‌లకు వ్యతిరేకంగా కీలక సాక్ష్యాధారాలు సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. బాధితురాలికి వ్యతిరేకంగా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఫిబ్రవరి 2న కేసు పెట్టగా, బాధితురాలిని అరెస్టుకు వెళ్లే అధికారుల కోసం అప్పటికి ఒక రోజు ముందుగానే విమాన టికెట్లు బుక్ చేసినట్లు తాజాగా గుర్తించారు పోలీసులు. దీంతో కుట్ర ప్రకారమే బాధితురాలిని అరెస్టు చేసేందుకు ఐపీఎస్ అధికారులు ప్రణాళిక రచించారని అనుమానిస్తోంది ప్రభుత్వం. ఈ ఆధారాలతో ఐపీఎస్‌లపై వేటు వేసేందుకు ఫైల్ సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసులు తవ్వి తీస్తుండటం వల్ల.. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యహరించిన అధికారులు హడలిపోతున్నారు. ప్రభుత్వ టార్గెట్‌లో ఉన్న అధికారుల వల్ల ఎవరికి ముప్పు వాటిల్లుతుందోననే టెన్షన్ పడుతున్నారు. ఒకరిద్దరిని లక్ష్యం చేసుకుని కేసులు పెట్టినా.. ఆ ఇష్యూతో సంబంధం లేని వారు కూడా ఇరుక్కుపోయే ప్రమాదం ఉండటంతో దిగువస్థాయి ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అటు వైసీపీ మాజీ ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశాలను సీరియస్‌గా పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ అడుగులన్నీ తమను ఇరికించేందుకే అన్న అనుమానంతో ఉన్న నేతలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఒక దాని తర్వాత ఒకటిగా నమోదు చేస్తున్న కేసులతో ఇప్పటికే కొందరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దాదాపు 90 రోజులుగా బయట ప్రపంచానికి కనిపించకుండా తిరుగుతున్నారు. ఇక తాజాగా మాజీ మంత్రి జోగి రమేశ్, వైసీపీ యువనేత దేవినేని అవినాశ్ కూడా అండర్ గ్రౌండ్‌కి వెళ్లిపోయారు. జోగి రమేశ్, అవినాశ్‌కు సుప్రీం తాత్కాలిక ఉపశమనం కల్పించినప్పటికీ, వారు ఇంకా డేంజర్ జోన్‌లోనే ఉన్నట్లు చెబుతున్నారు. మొత్తానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గమనిస్తే ముందుగా అధికారులను బుక్ చేసి ఆ తర్వాత నేతలను మూసేయాలని ప్లాన్ చేస్తున్నట్లు కనిపిస్తోందంటున్నారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందనే టెన్షన్ రోజురోజుకు పెరిగిపోతోంది.

గాంధీపై హత్యాయత్నం కేసు

హైదరాబాద్, సెప్టెంబర్ 14, మూడు రోజులు తెలంగాణ రాజకీయాలను కాకా పుట్టిస్తున్న అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి వివాదం మరో మలుపు తిరిగింది. కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్య తీసుకున్నారు. గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు కుమారుడు, మరో ఇద్దరు నేతలను కూడా ఈ కేసులో చేర్చారు. పీఏసీ ఛైర్మన్‌గా చేయడం వివాదం మొదలైంది. పార్టీ ఫిరాయించిన వారిపై చర్యలు తీసుకోవడం మానేసి వారికి పదవులు ఇవ్వడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడాని కంటే ముందే వాళ్లంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తాము పంపించిన గాజులు చీర ధరించి ప్రజల్లో తిరగాలని అన్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ఇంకా బీఆర్ఎస్‌లో ఉన్నానని చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. నిజంగా పార్టీలో ఉంటే తెలంగాణ భవన్‌కు వచ్చి మీడియాతో మాట్లాడాలని సూచించారు. లేదంటే తానే గాంధీ నివాసానికి వెళ్లి ఇంటిపై గులాబీ జెండా ఎగరేస్తానని చెప్పారు. ఇలా మొదలైన వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గాంధీ ఇంటికి బయల్దేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయితే ఇంతలో తన అనుచరులతో గాంధీ మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చారు. గాంధీ అనుచరులు కొందరు కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద విధ్వంసం సృష్టించారు. అటు కౌశిక్ రెడ్డి అనుచరులు కూడా కోడిగుడ్లు, టమోటాలతో ఎదురు దాడి చేశారు. ఇటు నుంచి రాళ్లు ఇతర వస్తువులతో గాంధీ అనుచరులు దాడి చేశారు. ఇలా గురువారం కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద యుద్ధ వాతావరణం తలపించింది. పోలీసులు జోక్యం చేసుకొని గాంధీని అక్కడి నుంచి తీసుకెళ్లడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అయితే సాయంత్రానికి పోలీసు కమిషనరేట్ వద్ద మళ్లీ హడావుడి మొదలైంది. కౌశిక్ రెడ్డికి మద్దతు సీన్‌లోకి బీఆర్ఎస్ కీలక నేతలు హరీష్‌సహా ఇతరులు వచ్చారు. ఈ హైడ్రామా అర్ధరాత్రి వరకు కొనసాగింది. శుక్రవారం కూడా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు గాంధీ ఇంట్లో సమావేశానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కౌశిక్ రెడ్డిని కూడా మరోసారి హౌస్ అరెస్టు చేశారు. ఇలా రెండు రోజుల పాటు ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. గాంధీని విమర్శించే క్రమంలో కౌశిక్ రెడ్డి ఆంధ్ర వాళ్లు అంటూ తేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ప్రభుత్వం కూడా సీరియస్‌గా స్పందిస్తోంది. మరోవైపు కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ల గళాటా చేసిన గాంధీతోపాటు ఆయన బంధువులు, అనుచరులపై కేసులు పెట్టింది. కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి విధ్వంసం చేసిన కేసులో అరికెపూడి గాంధీ, ఆయన సోదరుడు, కుమారుడితోపాటు కార్పొరేటర్లు, వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్‌పై పోలీసులు హత్యాయత్నం కేసు పెట్టారు. ఇప్పుడు ఇది తెలంగాణలో తీవ్రం సంచలనంగా మారుతోంది.

రాహుల్ గ్రాఫ్ పెరుగుతోందా...

పొలిటికల్ సెన్సేషన్. ఫైర్ బ్రాండ్ పాలిటిక్స్‌కు కేరాఫ్. అతని ప్రతి మాట ఇప్పుడో పెద్ద సంచలనం. తానిచ్చే ప్రతి స్టేట్‌మెంట్ చర్చనీయాంశమే. గడ్డుకాలం అయిపోయింది. సీన్ మారింది. ఇప్పుడు రాహుల్ గాంధీ మాట్లాడే ప్రతీమాటకు బీజేపీ ఆలోచించి సమాధానం చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఒకప్పుడు రాహుల్ ఏ కామెంట్ చేసినా లైట్ తీసుకున్న కమలనాథులు ఇప్పుడు ప్రతీ చిన్న మాటకు కౌంటర్ ఇవ్వడం లేకపోతే సంజాయిషీ ఇచ్చుకుంటున్నారు. అంతలా కమలం పార్టీ కళ్లలో నలుసులా మారారు రాహుల్ గాంధీ. అమెరికా పర్యటనలో రాహుల్ చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి. మోదీ, ఖీూ టార్గెట్‌గా విమర్శల దాడి పెంచుతున్నారు. మోదీ అంటే విద్వేషం లేదంటూనే మాటల బాణాలు ఎక్కుపెడుతున్నారు. యూఎస్ టూర్‌లో రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవుతున్నాయి. సిక్కులు భారతదేశంలో తలపాగా పెట్టుకోవడానికి, గురుద్వారాకు వెళ్లడానికి అనుమతించబోతున్నారా లేదా అనేదానిపై పోరాటం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం సిక్కులకే కాదు, అన్ని మతాలకు సంబంధించిన విషయమంటూ కామెంట్ చేశారు రాహుల్. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత పీఎం మోదీ పట్ల ఉన్న భయం పోయిందంటున్నారు రాహుల్. ఎన్నికల తర్వాత ఏదో మార్పు వచ్చిందని.. అంతకముందు ప్రధాని మోదీ భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. వివిధ ఏజెన్సీలు, మీడియా, ఐటీ చిన్న, మధ్య తరహా వ్యాపారాల్లో కూడా భయాన్ని కల్పించే ప్రయత్నం జరిగిందన్నారు. కానీ అవేమీ పని చేయలేదని.. అందరిలో భయం మాయమైందంటున్నారు. మోదీ ప్రభావం తగ్గిపోయిందని.. 56 ఇంచుల ఛాతీ, దేవుడితో ప్రత్యక్ష సంబంధం అంతా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సీరియస్‌గా రియాక్ట్ అవుతోంది. విదేశీ గడ్డపై భారత్ పరువు తీసేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని.. సిక్కుల ఊచకోతకు ఎవరు కారణమో రాహుల్ సమాధానం చెప్పాలంటూ ప్రశ్నిస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలంటూ సూచిస్తున్నారు కమలనాథులు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై కూడా విమర్శలు చేశారు రాహుల్. ఎన్నికలు పారదర్శకంగా జరిగినట్లు తాను భావించట్లేదని.. ఫేర్ ఎలక్షన్ జరిగితే బీజేపీకి 240 సీట్లు కూడా వచ్చేవి కావంటున్నారు రాహుల్. ఆర్థిక అండతో పాటు ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఏం కావాలో అదే చేసిందని.. తమ బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ప్రచారంపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారన్నారు రాహుల్. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గా?ంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది- దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ది పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి- రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫూటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. వైసీపీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి: రోజాతో సమాన హోదా రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూర్ఖులుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యం అమెరికాకు వెళ్లిన రాహుల్.. ఔఖీఎల మీటింగ్‌లో బీజేపీ తీరుపై తీవ్రస్థాయి విమర్శలు చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతోన్న రాహుల్ గ్రాఫ్.. ఔఖీఎల్లో వస్తున్న స్పందన చూసి బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. రాహుల్ ప్రతి మాటలో నిజం ఉందని.. బీజేపీ వ్యవస్థలను నాశనం చేసిందని.. దేశాన్ని ఆగం పట్టించిందని ఘాటుకు కౌంటర్ ఇస్తోంది హస్తం పార్టీ. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ యూఎస్ టూర్‌లో చేసిన వ్యాఖ్యలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా డైలాగ్‌వార్‌కు తెరదీశాయి. ఇది ఎటు టర్న్ తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది. అమెరికా పర్యటనలోఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ దేశంలో రిజర్వేషన్ల విషయంతో పాటు పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విదేశాల్లో భారత్ కు వ్యతిరేకంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అమెరికాలో భారత దేశాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు.. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ పార్టీ నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను.. బీజేపీ ఉన్నంతకాలం దేశంలో రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు. అదేవిధంగా దేశ భద్రతతో ఆటలాడలేరని అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీ ప్రతీసారి దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అమిత్ షా అన్నారు. ప్రాంతీయ వాదం, మతం, భాష పరంగా చీలకలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటన బయటపెట్టిందని అమిత్ షా అన్నారు.

కనిపించని కమలం...

హైదరాబాద్, సెప్టెంబర్ 14 శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య నెలకొన్ని వివాదం హైదరాబాద్‌లో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది. ఇద్దరు నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఒక్కసారిగా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయమే మారిపోయింది. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా గత మూడు రోజులుగా వివాదం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య ఇంత యుద్ధం జరుగుతుంటే బీజేపీ సైలెంట్ అయింది. దీంతో బీజేపీ మౌనంపై ఇప్పుడు ఆ పార్టీలోనే కాకుండా.. ఇతర పార్టీల్లోనూ జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాంతీయత అంశాన్ని లేవనెత్తారు. ఆ వ్యాఖ్యలు కాస్త పెద్ద దుమారమే రేపాయి. తెలంగాణ, ఆంధ్ర అంటూ చేసిన వ్యాఖ్యలపై అంతటా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. చాలా మంది ఆ వ్యాఖ్యలను ఖండిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో దీనిని క్యాష్ చేసుకోవాల్సిన బీజేపీ సైలెంటుగా ఉండిపోవడంపై ఆ పార్టీలోని క్యాడర్ కూడా అసంతృప్తితో ఉందని టాక్ నడుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రం ఆ పార్టీకి చెప్పుకోదగిన బలం లేదు. కానీ.. బీజేపీకి మాత్రం అంతోఇంతో బలం ఉంది. గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ పెద్ద సంఖ్యలో కార్పొరేటర్లను గెలిపించుకుంది. ఇప్పుడు ఆ పార్టీకి నగరంలోని కార్పొరేటర్లు సైతం పెద్ద బలం. ఇదిలా ఉంటే.. మరో ఏడాదిన్నరలో గ్రేటర్ ఎన్నికలు రాబోతున్నాయి. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ నేత చేసిన వ్యాఖ్యలను అస్త్రంగా మలచుకోవాల్సింది పోయి ఇలా మిన్నకుండడంపైనా విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో బీజేపీకి ఎమ్మెల్యేలు, ఎంపీల బలం కూడా పెరిగింది. గత రెండు ఎన్నికల్లోనూ ఆ పార్టీ సత్తా చాటింది. ఓటు బ్యాంకును సైతం పెంచుకుంది. అయితే.. ఈ క్రమంలో నగరంలో ఓ రేంజ్‌లో కొనసాగుతున్న ఈ వివాదంపై బీజేపీ కూడా తన స్టాండ్‌ని వినిపిస్తే బాగుండేదని కామెంట్లు వినిపిస్తున్నాయి. కేసీఆర్‌ను.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారపడితే పార్టీకి మరింత మైలేజీ వచ్చేదని టాక్ నడుస్తోంది. దీని వెనుక ఉన్న కారణం ఏంటా అనేది ఎవరికీ అర్థం కాని విషయం. రాష్ట్రంలో ఏ చిన్న గొడవ జరిగినా.. ఏ సమస్య వచ్చినా ఇట్టే స్పందించే కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదనే ప్రశ్నలు? వస్తున్నాయి. ఇప్పటికైనా ఈ అంశంపై స్పందిస్తారేమో చూద్దాం.

ఎదురు కాల్పుల్లో మావోయిస్టు మృతి

బీజాపూర్ సుక్మా జిల్లా చింతగుఫాపోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు-నక్సలైట్ల ఎదురు కాల్పులు జరిగాయి. తుమల్పాడ్ అటవీ-కొండలో జరిగింది. ఘటనలో కుప్ప అనే మావోయిస్టు మృతి చెందాడు. ఘటనా స్థలంలో ఆయుధాలతో సహా పెద్ద మొత్తంలో నక్సలైట్ సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. కూంబింగ్ లో పాల్గొన్న డిస్ట్రిక్ట్ ఫోర్స్, డీఆర్జీ, బస్తర్ ఫైటర్ దళాలు పాల్గొన్నాయి. ఘటనా స్థలంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

విరాళాల వ్యూహాలు....

విజయవాడ, సెప్టెంబర్ 14, సీఎం చంద్రబాబును కలవాలి? తమ కోసం చెప్పుకోవాలంటే ఎవరికైనా కుదురుతుందా? సాధారణ పరిస్థితుల్లో సీఎంను కలవాలంటే చాలా తతంగమే ఉంటుంది. అదే వరద బాధితులకు విరాళిస్తామంటే ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇట్టే లభిస్తుంది. పుణ్యం, పురుషార్థం రెండూ దక్కుతుండటంతో చాలా మంది వ్యాపార, పారిశ్రామిక దిగ్గజాలు, మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు ఇచ్చేందుకు పోటీ పడుతున్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని సీఎం చంద్రబాబు పిలుపునకు చాలా మంది స్పందిస్తున్నారు. ఇందులో కొద్ది మంది ముఖ్యమంత్రిని కలవడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలిచ్చేందుకంటూ మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, వైసీపీ ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ వంటివారు సీఎం చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. అదేవి ధంగా కొందరు పారిశ్రామిక దిగ్గజాలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళాల చెక్కులిచ్చారు. గత ప్రభుత్వంతో సన్నిహితంగా మెలిగిన వారు కూడా ఇప్పుడు చంద్రబాబు అనుగ్రహం కోసం ప్రయత్నిస్తున్నారు.ఇలాంటి వారు విరాళాలివ్వడాన్ని అనుకూలంగా మార్చుకుంటున్నట్లు చెబుతున్నారు. సాధారణంగా ముఖ్యమంత్రిని కలవాలంటే చాలా ప్రొసీజర్ పాటించాల్సి వుంది. కానీ, వరద బాధితులకు విరాళాలిస్తామంటే వెంటనే సీఎం అపాయింట్ మెంట్ లభిస్తుండటంతో చెక్కులు పట్టుకుని ప్రత్యేకంగా వాలిపోతున్నారట వ్యాపార, పారిశ్రామికవేత్తలు. ఇక ఇదే సమయంలో కొందరు మాజీ నేతలు సైతం టీడీపీలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తూ? చంద్రబాబును కలుస్తున్నట్లు చెబుతున్నారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కూడా సీఎం చంద్రబాబును చెక్కుల ద్వారా కలవడం ఇలా వ్యూహమేనంటున్నారు.మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు ప్రస్తుతం వైసీపీలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఆయన టీడీపీలోకి వస్తారనే ప్రచారం ఉంది. ఎన్నికల ఫలితాల తర్వాత టీడీపీలో పునరాగమనానికి ఆయన చాలా ప్రయత్నాలు చేస్తున్నారంటున్నారు. అయితే ఆయన రాకను ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు అడ్డుకుంటున్నట్లు చెబుతున్నారు. తన వ్యాపార అవసరాల కోసం వైసీపీలోకి వెళ్లిన శిద్ధా? గత ప్రభుత్వంలో తమ వ్యాపారాలు దెబ్బతీసేలా పావులు కదిపారని అధినేత చంద్రబాబుకు ఫిర్యాదు చేశారట ప్రకాశం నేతలు. దీంతో కలుస్తానని శిద్ధా అపాయింట్ మెంట్ అడిగినా చంద్రబాబు అంగీకరించలేదని చెబుతున్నారు. అయితే ఎలాగైనా చంద్రబాబు అనుగ్రహం సంపాదించాలని భావించిన శిద్ధా.. పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నట్లు చెబుతున్నారు.ఇందులో భాగంగానే వరద బాధితులకు విరాళాలివ్వడానికని పేరు పెట్టి సీఎం చంద్రబాబును కలిసినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు.. మాజీ మంత్రి శిద్ధాను కుశల ప్రశ్నలు వేయడంతో తనపై అధినేతకు కోపం లేదని ఊపిరి పీల్చుకున్నట్లు చెబుతున్నారు. జిల్లా నేతలు వద్దన్నా.. గట్టిగా ప్రయత్నించి పసుపు కండువా కప్పుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇదే విధంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కూడా టీడీపీలో చేరాలనే ప్లాన్ తో కొద్ది రోజుల క్రితం తన పదవికి వైసీపీకి రాజీనామా చేశారు. అయితే సీఎం చంద్రబాబును కలిసే అవకాశం ఇంతవరకు రాకపోవడంతో వెయిటింగ్ లోనే ఉన్నారట కర్రి పద్మశ్రీ. ఆమె కూడా ఇప్పుడు వరద బాధితులకు విరాళం ప్రకటించి? సీఎంను కలిశారంటున్నారుఇలా గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన నేతలు? పారిశ్రామిక, వ్యాపార దిగ్గజాలు సీఎం చంద్రబాబు అనుగ్రహం కోసం చెక్కుల ద్వారా చక్కని ప్లాన్ వేసుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. చెక్కులు ఇవ్వడం ద్వారా తమ ఉదారత చాటుకోవడమే కాకుండా చంద్రబాబు దృష్టిలో పడి తమపై వ్యతిరేకత పెరగకుండా చూసుకోవాలని చాలా మంది ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. కొంతకాలంగా టీడీపీ నేతల ఆగ్రహాన్ని చవిచూస్తున్న మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు వంటి బిజినెస్ మ్యాన్ కమ్ పొలిటీషియన్స్ మాత్రం పక్కా వ్యూహంతో చంద్రబాబును కలిసినట్టు చెబుతున్నారు. మొత్తానికి వరద బాధితులకు విరాళాలివ్వడమనే టాస్క్ టీడీపీలోకి వెళ్లాలని.. ఆ పార్టీతో సత్సంబంధాలు కోరుకుంటున్న వారికి చక్కని అవకాశంగా మారిందని అంటున్నారు.

హైడ్రా స్పీడ్ కు బ్రేక్ పడినట్టేనా

హైదరాబాద్, సెప్టెంబర్ 14, హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ అంట్ అసెట్స్.. ఈ పద కొత్తగా అనిపిస్తుంది. కానీ, హైడ్రా అనగానే రెండు తెలుగు రాష్ట్రాల వారికి ఈజీగా అర్థమవుతుంది. విశ్వనగరం హైదరాబాద్‌ను ఫ్యూచర్ సిటీగా మార్చలన్న సంకల్పంతో సీఎం చేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. ఇందులో భాంగా నగరానికి ఎట్టుబడులు రావాలంటే ముందుగా వరదల నుంచి విముక్తి కల్పించాలని భావించారు. చిన్న పాటి వర్షం పడినా నరకాన్ని తలపిస్తున్న రోడ్లు.. కాలువలు, నదులను తలపిస్తున్న కాలనీల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి.. ఏళ్లుగా కబ్జా అవుతూ వస్తున్న చెరువులు, కుంటలను చెర విడిపించేందుకు హైడ్రా ఏర్పాటు చేశారు. దీనికి కమిషనర్‌గా ఐపీఎస్ రంగనాథ్‌ను నియించారు. గడిచిన నెల రోజుల్లో 200 ఎకరాలకుపైగా ఆక్రమణలను తొలగించింది. ఇర హైడ్రా దూకుడుకు కబ్జాదారులు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఎఫ్‌టీఎల్, బఫర్ పరిధిలో నిర్మాణాలు చేపట్టిన వారు గజగజ వణుకుతున్నారు. హైడ్రా బుల్డోజర్ ఎప్పుడు తమ ఇంటి మీదికి వస్తుందో అన్న ఆందోళన చాలా మందిలో కనిపిస్తోంది. వేగంగా.. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా హైడ్రా తన పని తాను చేసుకుపోతంది. ఈ నేపథ్యంలో హైడ్రా స్పీడ్‌కు బ్రేక్ వేసేందుకు తెర వెనుక మంత్రాంగం నడిపిస్తున్నారు.హైడ్రాకు వ్యతిరేకంగా తాజాగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. హైడ్రా ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో 99 రద్దు చేయాలని కోర్టును కోరారు. విచారణ చేపట్టిన కోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ రెండు వారాలు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. ఈ పిటిషన్‌లో జీహెచ్‌ఎంసీ యాక్ట్‌ను కాదని హైడ్రాకు ఎలా అధికారాలు ఇస్తారని పిటిషనర్ ప్రశ్నించారు. హైడ్రాకు చట్టబద్ధత లేదని విన్నవించారు.ఇదిలా ఉంటే.. హైడ్రా స్పీడు తగ్గడం లేదు. ఆక్రమణల విషయంలో తన పని తాను చేసుకుంటూ పోతోంది. గడిచిన నెల రోజుల్లోనే 200 ఎకరాలకు పైగా ఆక్రమిత స్థలాన్ని విడిపించామని తెలిపింది. ఈ క్రమంలో వెయ్యికిపైగా నిర్మాణాలు కూల్చివేసినట్లు వెల్లడించింది. అయితే హైడ్రా దూకుడుతో చాలా మంది హైకోర్టును ఆశ్రయిస్తున్నారు.

కానీ, కోర్టు నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకోవాల్సిందే అని సమర్థిస్తుంది. ముందుగా నోటీసులు ఇవ్వాలని పేర్కొంటుంది. అన్నీ పరిశీలించాకే కూల్చివేతలు చేపట్టాలని ఆదేశిస్తోంది. కోటి రూపాయల నుంచి 2 కోట్ల రూపాయలు పెట్టి విల్లాలు కొన్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్డర్‌తో తమ డబ్బులు తమకు వెనక్కి ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే మరో ప్రాంతంలో తమకు ఇళ్లు ఇప్పించాలని కోరుతున్నారు.

మెంబర్ షిప్పే.... లిట్మస్ టెస్ట్...

హైదరాబాద్, సెప్టెంబర్ 14, తెలంగాణపై భారీగా ఆశలు పెట్టుకున్న కమలం పార్టీ?. కొత్త అధ్యక్షుడిగా సరైన నేతను ఎంపిక చేయాలని చాలా కాలంగా కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా పలువురు నేతల పేర్లను పరిశీలిస్తున్న బీజేపీ పెద్దలు? కార్యకర్తల్లో బలం ఉన్న నేతకే పట్టం కట్టాలని నిర్ణయించుకున్నట్లు తాజా సమాచారం. ఇందులో భాగంగా పార్టీ అధ్యక్ష పదవి ఆశిస్తున్న నేతలు అందరికీ పార్టీ సభ్యత్వ నమోదు పరీక్ష పెట్టినట్లు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో బలపడుతూ వస్తున్న బీజేపీ? వచ్చే ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కార్యకర్తల బలం ఎక్కువగా ఉండాలని భావిస్తోంది. ఇందుకోసం గత ఎన్నికల్లో పోలైన 70 లక్షల ఓట్లను పార్టీ సభ్యత్వంగా నమోదు చేయించాలని ఆశిస్తోందంటున్నారు. ఈ టార్గెట్‌ను చేరుకోడానికి పార్టీ నేతలకు బాధ్యతలు అప్పగించినట్లు చెబుతున్నారుతెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్‌తోపాటు మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు ఆశలు పెట్టుకున్నారు. ఈ ముగ్గురు ఎవరికి వారే తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ నేత ఈటల రాజేందర్ చాలాకాలంగా అధ్యక్ష పదవి ఇస్తారని ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్‌కు తానే ప్రత్యామ్నాయ నేతగా ఎదగాలనే లక్ష్యంతో బీజేపీలో చేరిన ఈటల? బీజేపీ సభ్యత్వం తీసుకున్న నాటి నుంచి అధ్యక్ష పదవిపైనే గురిపెట్టారు. పార్టీ కూడా ఆయనకు ఆ స్థాయి గౌరవమే ఇచ్చింది. కానీ, కాషాయ సిద్ధాంతాలను అనుసరించి ఇప్పటివరకు ఈటలకు అధ్యక్ష పదవిపై ఇవ్వకుండా నెట్టుకొచ్చింది. ఇక ఆయన పోటీగా మరో ఇద్దరు ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు అధ్యక్ష పీఠాన్ని ఆశిస్తుండటంతో పార్టీ ఈ నలుగురికి పరీక్ష పెట్టిందంటున్నారు.రాష్ట్రంలో 70 లక్షల సభ్యత్వాలను చేరుకోవాలంటే ప్రతి బూత్‌లో కనీసం 200 మంది కార్యకర్తలను సంపాదించాలని భావిస్తోంది కమలం పార్టీ. దీంతో పార్టీ అగ్ర నేతలంతా రంగంలోకి దిగి పార్టీ సభ్యత్వ నమోదును ఓ యజ్ఞంలా చేస్తున్నారంటున్నారు. ఎంపీ ఈటలతోపాటు రఘునందన్‌రావు, అర్వింద్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావుతో పాటు మరికొందరు నేతలు ఎవరికివారుగా సభ్యత్వ నమోదును సవాల్‌గా తీసుకుని పనిచేస్తున్నారని చెబుతున్నారు. తమ నియోజకవర్గాలతోపాటు తమ అనుచరుల ద్వారా ఎక్కువ సభ్యత్వం చేయించి? పార్టీ పెద్దల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. సభ్యత్వ నమోదు పూర్తయ్యాక పార్టీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడం బీజేపీ ఆనవాయితీ. ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షులను నియమిస్తారు. ఇప్పుడు కూడా ఎక్కువ సభ్యత్వాలను నమోదు చేయించి జాతీయ పార్టీ నేతలను ఆకట్టుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర బీజేపీ నేతలు పావులు కదుపుతున్నారని చెబుతున్నారు.ఈ నెల 9న ప్రారంభమైన సభ్యత్వ నమోదు.. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా సాగుతోందంటున్నారు. అధిష్టానం ప్రత్యేక టార్గెట్లు పెట్టడంతో ఎవరు ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి కాబోయే బీజేపీ అధ్యక్షుడికి ముందుగానే కఠిన పరీక్ష పెట్టిందంటున్నారు. ప్రతి బూత్ స్థాయిలో 200 సభ్యత్వాలు నమోదు చేయడం కుదిరేపనేనా అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఐతే పార్టీకి 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు ఉండటంతోపాటు క్రమంగా బలోపేతమవుతున్నామనే భావనతో నేతలు దూసుకుపోతున్నారు. మొత్తానికి ఈ పరీక్షలో ఎవరు విజయం సాధిస్తారనేది ఆసక్తి రేపుతోంది.

డాక్టర్ల నిరసన

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిన్న పిల్లల వైద్య నిపుణుడు రాజేష్ పై జరిగిన దాడిని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు పగడాల కాళి ప్రసాదరావు ఆధ్వర్యంలో పెద్దపల్లి లో భారీ ర్యాలీ నిర్వహించి రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యుడు రాజేష్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించడం తప్ప ప్రాణాలు తీసే ఆలోచన తమకు ఉండదని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో రోగుల ఆరోగ్య పరిస్థితి విషమించి మరణిస్తే అందుకు కారణం వైద్యులు కాదని తెలిపారు. రోగులు ప్రాణాలు కోల్పోతే బాధితులు వైద్యులపై చట్ట ప్రకారంగా వెళ్లాలి తప్ప దాడులు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో వైద్యులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠిన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం వైద్యుడు రాజేష్ పై దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందజేశారు.

ప్రాంతీయ అంశం పార్టీ వాయిస్సా.. సొంత వ్యవహారమా?

హైదరాబాద్, సెప్టెంబర్ 14, కారు పార్టీలో ఏం జరుగుతోంది? అంతర్గత కలహాలు ఆ పార్టీని చుట్టుముట్టాయా? కొద్దిరోజులుగా ఎడముఖం పెడముఖంగా ఉన్ననేతలతో కేసీఆర్‌కు దూరం పెరిగిందా? కౌశిక్‌రెడ్డి వ్యవహారంతో కారు పార్టీ రెండు ముక్కలైందా? కౌశిక్ ప్రాంతీయ అంశం పార్టీ వాయిస్సా.. సొంత వ్యవహారమా? సొంతంగా మాట్లాడితే పార్టీ సస్పెండ్ చేస్తుందా? ఇవే ప్రశ్నలు తెలంగాణ రాజకీయ నేతలను వెంటాడుతున్నాయి. కష్టాలు వచ్చినప్పుడే దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. కాస్త కోలుతున్న తర్వాత సమస్యలు కొలిక్కివస్తాయి. కానీ కారు పార్టీకి పవర్ పోయిన నుంచి వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోవడం.. నేతలు వెళ్లిపోవడం, ఇప్పుడు అంతర్గత కలహాలు వెంటాడుతున్నాయి. దీన్ని హ్యాండిల్ చేయలేక గులాబీ బాస్ సతమతమవుతున్నారు. అసలే బోలెడు సమస్యలతో గింజుకుంటున్న కారు పార్టీ.. కౌశిక్ వ్యవహారంతో ఆ పార్టీ రెండుగా చీలిపోయిందనే వాదన బలంగా వినిపిస్తోందిబీఆర్ఎస్ రెండుసార్లు అధికారంలోకి రావడానికి గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు కీలకపాత్ర పోషించారు. కేసీఆర్ మంచి చేస్తారని నమ్మారు. పెద్దాయన ఉండగా అంతా మంచి జరుగుతుందని భావించారు. ప్రస్తుతం అధికారం కోల్పోయినా.. గ్రేటర్ ప్రజలు ఆదరణ చూపారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో కారు పార్టీ విజయం సాధించింది. కారు బలంగా ఉందని నమ్మారు. హైదరాబాద్ సిటీలో అన్ని రాష్ట్రాల ప్రజలు ఉంటున్నారు. వారి మధ్య ఏనాడూ ప్రాంతీయ విభేదాలు రాలేదు. కారులోని నేతల మధ్య ఈ చిచ్చు మొదలైంది. ఈ వ్యవహారం ఎప్పటి నుంచి ఉందో తెలీదుగానీ.. గురువారం నాటికి తారాస్థాయికి చేరింది.ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడిన మాటలతో ఆ పార్టీలో కొందరు నేతలు షాకయ్యారు.. మరికొందరు తప్పుబట్టారు కూడా. ఇంతకీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేసి ప్రాంతీయ కామెంట్స్ ఆయన సొంతమా? లేక పార్టీ వాయిస్‌ని బయటపెట్టారా? ఇదే చర్చ తెలంగాణ అంతటా నెలకొంది. ఒకవేళ కౌశిక్ వ్యవహారమైతే ఆయనపై పార్టీ వేటు వేయడం ఖాయంగా కనిపిస్తోంది. పార్టీ వాయిస్ అయితే రెండుగా చీలిపోవడం ఖాయమని నేతలు చర్చించుకుంటున్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్‌కు ఈ తరహా సమస్యలు రాలేదుదీనివల్ల కారు పార్టీకి గ్రేటర్‌లో ఊహించని దెబ్బ తగులుతుందన్నది నేతల అంతర్గత మాట. ఎందుకంటే ప్రతీ నియోజకవర్గంలోనూ వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఉన్నారు. ఈ వ్యవహారం తర్వాత వారితో అభద్రతా భావం వచ్చినట్టు కనిపిస్తోంది. బస్సుల్లో, రోడ్లపై ఇప్పుడు దీనిపైనే ప్రజలు చర్చించుకుంటున్నారంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు.

దీనికితోడు ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న ఈ రచ్చకు పెద్దాయన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేయలేదుసైలెంట్‌గా ఉండడం వల్ల ఒక్కోసారి అనర్థాలు వస్తాయని గులాబీ అధినేతకు బాగా తెలుసు. అయినా సైలెంట్ వెనుక కారణమేంటి? కౌశిక్ వ్యవహారంతో గ్రేటర్ హైదరాబాద్ లోని కారు పార్టీ నేతలు ఆలోచనలో పడినట్టు వార్తలు గుప్పుమన్నాయి. ఇప్పటికైనా కేసీఆర్ మౌనం వీడకుంటే పార్టీకి మరింత నష్టం కలుగుతుందనే భావన ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది.

వరద సాయంపై నోరు మెదపని కేంద్రం

హైదరాబాద్, సెప్టెంబర్ 14, వరదలు మిగిల్చిన నష్టం నుంచి తెలంగాణ ఇప్పుడప్పుడే కోలుకునేలా కనిపించడం లేదు. కేంద్ర పెద్దలెవరూ సాయం పై నోరు మెదపడం లేదు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. అందులో ఇద్దరు మంత్రులు కూడా ఉన్నారు. కానీ తెలంగాణకు ఒరిగిందేమీ లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో బీజేపీ నేతలు కొట్టిన డైలాగులు ఎక్కడికి పోయాయో.. ఎవరికీ అర్థం కావడం లేదని అంటున్నారు.అన్నింటికీ మించి తెలంగాణ ఎంపీలకు కేంద్ర మంత్రి పదవులు వచ్చాయి. ఇక వీరందరూ వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. వీరితో పాటు బీజేపీ ఎంపీల బృందాలు పర్యటించాయి. ఖమ్మం జిల్లాలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించి.. రాకాసితండాలో వరద బాధితులను పరామర్శించారు. బాధితులకు అండగా కేంద్ర ప్రభుత్వం ఉంటుందని అభయమిచ్చారు.ముందుగా.. పంట పొలాల్లో ఇసుక మేటను తొలగిస్తామని హామీ ఇచ్చారు. అందుకు తగిన ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే ఇక్కడితో డ్రామా అయిపోయిందని అంటున్నారు. వచ్చారు.. చూశారు.. వెళ్లారు. అనే కాన్సెప్ట్ లోనే నడిచిందని అంటున్నారు. కనీసం వీరెవరూ కూడా కేంద్ర పెద్దలతో మాట్లాడి నిధులు రప్పించే ప్రయత్నాలు చేయడం లేదనే తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.వరదల కారణంగా తెలంగాణకు రూ.5,348 కోట్ల మేర నష్టం జరిగిందని సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఓపెన్ గా ప్రకటించారు. అంతేకాదు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో జరిగిన సమావేశంలో కూడా ఇదే మాట తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రజలకు సాయం చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. కట్ చేస్తే.. ఫలితం శూన్యం. ఆయన హైదరాబాద్ నుంచి ఫ్లయిట్ ఎక్కి, అన్నీ ఇక్కడే మరిచిపోయారని, ఢిల్లీ వరకు తీసుకెళ్లలేదని అంటున్నారు.గతంలో కూడా తెలంగాణకు భారీ వరదలు వచ్చాయి. అప్పుడు హైదరాబాద్ లో కురిసిన భారీ వర్షాలకు కేంద్రం నుంచి ఆశించిన సాయం అందలేదు. అదే గుజరాత్ లో జరిగితే మాత్రం పరిగెత్తుకుంటూ వెళ్లి, కోట్ల రూపాయలు కుమ్మరిస్తారని అంటున్నారు. అక్కడ వారే ప్రజలు, ఇక్కడి వారు కారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం వరదలకు తెలంగాణలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం కలిగింది. ఎంతోమంది పేదలు నిరాశ్రయులయ్యారు. వారందరికీ పునరావాసం కల్పించాల్సి ఉంది. ఇవన్నీ జరగాలంటే కేంద్రం ఏదో మొక్కుబడి తంతుగా విదిలిస్తే సరిపోదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.పక్కనే ఉన్న మరో తెలుగురాష్ట్రం ఏపీకి ఎక్కువ నిధులిచ్చి, తెలంగాణకు తక్కువ ఇచ్చినా ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఇలా చేస్తే.. తెలంగాణ ప్రజల్లో బీజేపీ పట్ల వ్యతిరేకత మరింత పెరుగుతుందని, ఇది వారికే నష్టమని సీనియర్ రాజకీయ విశ్లేషకులు వ్యాక్యానిస్తున్నారు. అన్నింటికీ మించి గొప్ప విషయం ఏమిటంటే.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాక్షేమం కోసం ఒక మెట్టు దిగి పార్టీలు వేరేనా ప్రజల కోసం పార్టీలకతీతంగా పనిచేద్దామని ముందడుగు వేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

బీజేపీ, బీజేఎల్పీ మధ్య విబేధాలు...

హైదరాబాద్, సెప్టెంబర్ 14, తెలంగాణ రాష్ట్ర బీజేపీలో నిప్పుల కుంపటి మళ్లీ రాజుకుంటుంది. ఇప్పటికే కొత్త, పాత నేతల పంచాయతీ పార్టీ కార్యాలయం దాటి.. జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోతుందని టాక్ నడుస్తోంది. ఇక తాజాగా పార్టీ రాష్ట్ర నేతలకు, బీజేఎల్పీకి మధ్య మరోసారి వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకత్వం పూర్తిగా కమ్యూనికేషన్ లేకుండా పోయిందనే ప్రచారం జరుగుతోంది. రేపో మాపో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన ఉంటుందనే ప్రచారం కొనసాగుతున్న తరుణంలో ఎవరికి ఆ పదవి దక్కుతుందనే విషయంపై ఇప్పటికీ ఎవరికీ క్లారిటీ లేకపోవడం సర్వత్రా అనుమానాలకు దారి తీస్తోంది.ప్రస్తుత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి.. కేంద్ర మంత్రిగా, జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంఛార్జీగా అదనపు బాధ్యతలు మోస్తున్నారు. అది చాలదన్నట్టు, రాష్ట్ర పార్టీ వ్యవహారాల్లో కొంత మంది నేతలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ.. వారితోనే అన్నీ చేయిస్తున్నారన్న విమర్శలు కిషన్‌రెడ్డిపై వెల్లువెత్తుతున్నాయి. అధ్యక్ష పదవి ఎట్టి పరిస్థితుల్లో వలస నేతలకు దక్కకూడదని కిషన్ రెడ్డి పావులు కదుపుతున్నారనే వాదనలు సొంత పార్టీలోనే బయటపడుతున్నాయని చర్చించుకుంటున్నారుబీజేఎల్పీ లీడర్‌గా వున్న ఏలేటి మహేశ్వర్ రెడ్డితో పాటు.. కొంత మంది ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తున్నారనే ఆరోపనలు సైతం పుట్టుకొస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే జరుగుతున్న పరిణామాలకు ప్రత్యక్షంగా కిషన్ రెడ్డి కనిపించకపోయినా.. ఆయన అనుచరవర్గం కొంత మంది పాత్ర మాత్రం స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు. ఈ క్రమంలోనే పార్టీకి ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేలను.. పార్టీ ఆఫీసులోని నేతలు లైట్ తీసుకుంటున్నాని జోరుగా చర్చ జరుగుతోంది. గెలిచిన 8 మంది ఎంపీల్లో కూడా ఇద్దరు తప్ప.. మిగతా వారు వేరే పార్టీల నుంచి చేరిన వారే కావడంతో.. వారిని కూడా లెక్కలోకి తీసుకోవడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయిఅంతే కాకుండా బీజేపీ ప్రజా ప్రతినిధులు ఎవరూ.. పార్టీ రాష్ట్ర కార్యాలయం మెట్లు ఎక్కడానికి కూడా ఇష్ట పడటం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. కిషన్ రెడ్డి, లక్ష్మణ్ మీడియా సమావేశాలు తప్ప ఇంకెవరికీ పార్టీ ఆఫీసులో సమావేశం పెట్టేందుకు వీల్లేకుండా అంక్షలు విధించారని.. పార్టీ ఇన్ సైడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మీడియా సమావేశం నిర్వహించాలంటే ఎంత పెద్ద లీడరైనా సబ్జెక్ట్ ఏంటో ముందే చెప్పి.. సబ్జెక్ట్ నచ్చితే ఓకే లేదంటే లేదు అనే రీతిలో పరిస్థితి మారిందని అనుకుంటున్నారు. పార్టీలో ఏం చెప్పాలన్న, ఏం మాట్లాడలన్న, అధ్యక్షుల వారే చెప్పాలి, లేదా జనరల్ సెక్రటరీలు మాత్రమే చెప్పాలి అన్నట్టు వ్యవహారం నడుస్తోందని నేతలు వారి సన్నిహితుల దగ్గర వాపోతున్నారట. అందుకే బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి తన మకాం అసెంబ్లీకి మార్చుకున్నారని కూడా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.రాష్ట్ర బీజేపీ నేతలు ఏలేటిని టార్గెట్ చేసి.. ఆయనను పార్టీ కార్యక్రమాల్లో ఇన్వాల్వ్ అవ్వనివ్వకుండా అడ్డుపడుతున్నారనే టాక్ వినిపిస్తోంది. పార్టీ చేసే ఏ కార్యక్రామాల్లోనూ బీజేఎల్పీ నేతకు పిలుపు ఉండదని.. కనీసం ఫ్లెక్సీల్లో కూడా ఆయన ఫోటో వేయడం లేదని ఏలేటి వర్గం ఆరోపిస్తోంది. ఇదంతా పలువురు సీనియర్ నేతలు కావాలనే చేస్తున్నారని ఏలేటీ వర్గం మండిపడుతుంది. కిషన్ రెడ్డికి తెలియకుండా ఇదంతా జరుగుతోందా.. లేక కిషన్ రెడ్డే ఇదంతా చేయిస్తున్నారా అనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.తాజాగా జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలోనూ బీజేఎల్పీ నేతకు ప్రయార్టీ ఇవ్వలేదని వాపోతున్నారు. ఎమ్మెల్యేలంతా కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటిస్తామని.. అందుకు అనుగుణంగా షెడ్యూల్ తయారు చేయాలని పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డికి ఫోన్ చేసినా.. కనీసం స్పందించలేదని ఎమ్మెల్యేలు గుర్రుగా ఉన్నారట. ప్రధాన కార్యదర్శులు, పార్టీ కార్యాలయంలో ఉంటూ అందర్నీ డామినేట్ చేయాలని చూస్తున్నారని బీజేపీ వర్గాలు మండిపడుతున్నాయి. ఈ క్రమంలోనే అసెంబ్లీలో బీజేఎల్పీ మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. ఃఏఒఖ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో.. పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా బీజేపీ ఎంపీలు హాజరయ్యారు. బీజేపీ మెంబర్షిప్ డ్రైవ్ వేగవంతం సహా పలు కీలక అంశాలపై మీటింగ్ లో చర్చించినట్టు తెలుస్తోంది. మరి ఈ మీటింగ్ పట్ల బిజెపిఈ సీనియర్ నేతలు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.అంతర్గత విభేదాలతో రాష్ట్ర బీజేపీకి గట్టి దెబ్బ తగిలే ఛాన్స్ ఉందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ముదురుతున్న నేతల తీరుతో రాష్ట్ర బీజేపీ భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారింది.

ఈ నెల 20 న తెలంగాన క్యాబినెట్ భేటీ

హైదరాబాద్ ఈ నెల 20న సాయంత్రం 4 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. హైడ్రాకు చట్టబద్దత, బీసీ రిజర్వేషన్ల అంశంలో కోర్టు తీర్పుపై చర్చించనునున్నట్లు సమాచారం.

తెలంగాణ టెక్నికల్ యూనివర్సిటీగా సాంకేతిక విద్యామండలి

హైదరాబాద్, సెప్టెంబర్ 14, తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి త్వరలోనే యూనివర్సిటీగా మారనుంది. ఈ మేరకు ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల పర్యవేక్షణ కోసం ఏర్పాటుచేసిన సాంకేతిక విద్యామండలిని వర్సిటీగా మారనుంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజినీరింగ్ కాలేజీలుగా హోదా పెంచిన నేపథ్యంలో.. ప్రత్యేకంగా ఆ కళాశాలల నియంత్రణకు ఓ యూనివర్సిటీ అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఇప్పటికే గుజరాత్‌లో పనిచేస్తున్న సాంకేతిక విశ్వవిద్యాలయంపై విద్యాశాఖ అధ్యయనం చేసింది.రాష్ట్రంలో ప్రస్తుతం 173 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 140 వరకు జేఎన్‌టీయూ-హైదరాబాద్ పరిధిలో ఉండగా.. మరో 15 కళాశాలలకు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో నడుస్తున్నాయి. ప్రభుత్వం ఇటీవలే వికారాబాద్ జిల్లాలోని కోస్గి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజిగా మార్చిన సంగతి తెలిసిందే. ఈ విద్యాసంవత్సరం నుంచే ఈ కళాశాల అందుబాటులోకి వచ్చింది. దీంతోపాటు మరో 9 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఇంజినీరింగ్ కళాశాలలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే 2025-26వ విద్యాసంవత్సరం నుంచి ఈ కళాశాలలు అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

ఎస్‌బీటెట్ పరిధిలో 114 పాలిటెక్నిక్‌లు..

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ పరిధిలో ప్రస్తుతం 57 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు, 57 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. అయితే ఇంజినీరింగ్ కాలేజీలకు అఫిలియేషన్ ఇచ్చే అధికారం ఆ బోర్డుకు లేదు. ఈ కారణంగా టెక్నికల్ బోర్డును వర్సిటీగా మారిస్తే భవిష్యత్తులో ఎన్ని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలొచ్చినా సమస్య ఉండదని ప్రభుత్వ ఆలోచనగా ఉంది. జేఎన్‌టీయూహెచ్‌పై తగ్గనున్న భారం..

టెక్నికల్ బోర్డును యూనివర్సిటీగా మార్చడంతో.. జేఎన్‌టీయూహెచ్‌పై పనిభారం తగ్గనుంది. జేఎన్‌టీయూహెచ్ కింద ప్రస్తుతం 140 వరకు ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటితోపాటు 80 వరకు ఫార్మసీ కళాశాలలు, మరో 94 మేనేజ్‌మెంట్ కళాశాలలతోపాటు వర్సిటీ కళాశాలలు మరో 8 ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ఈ కాలేజీలకు మరిన్ని వస్తే.. యూనివర్సిటీపై భారం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గుజరాత్‌లోనూ టెక్నికల్ యూనివర్సిటీ (ఏజ) పనిచేస్తోంది. అదే తరహాలో ఇక్కడా సాంకేతిక విద్యామండలిని తెలంగాణ టెక్నికల్ యూనివర్సిటీగా మారనుంది.

ఆరు పోస్టులు... పదుల సంఖ్యలో ఆశావహులు

రంగారెడ్డి, సెప్టెంబర్ 14, తెలంగాణలో క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. 9 నెలలు గడిచిపోవడంతో మలి దశ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని అంటున్నారు. వరద నష్టంపై కేంద్ర సాయం కోరుతూ ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి పనిలో పనిగా?. మంత్రివర్గ కూర్పుపై అధిష్టానం అనుమతి తీసుకుంటారని చెబుతున్నారు.

మొన్నటిదాకా సీఎం రేవంత్ రెడ్డి జోడు పదవులలో కొనసాగారు. పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించడంతో సీఎం రేవంత్ రెడ్డి పార్టీ బాధ్యతల నుంచి ఫ్రీ అయ్యారు. ఇక సాధ్యమైనంత తొందరగా మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని సీఎం డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. ఇన్నాళ్లు క్యాబినెట్ విస్తరణకు పీసీసీ చీఫ్ నియామకమే అడ్డుగా ఉండేది. సామాజిక సమీకరణల దృష్ట్యా ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే తర్జనభర్జన కొనసాగింది. ఇప్పుడు పీసీసీ పీఠముడి వీడిపోవడంతో మంత్రి వర్గ కూర్పు ప్రభుత్వానికి సవాల్‌గా మారిందంటున్నారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలుపుకుని 11 మంది మంత్రులు ఉన్నారు. ఇంకా ఆరు ఖాళీలు ఉండగా, ఆశావహులు భారీ క్యూలో ఉన్నారు. ఎలాగైనా మంత్రి పదవి కైవసం చేసుకుని బుగ్గ కారులో తిరిగేయాలని తహతహలాడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ పెద్దల ఆశీస్సుల కోసం హైదరాబాద్, ఢిల్లీ మధ్య చక్కర్లు కొడుతున్నారు.

కులం, బలం, ప్రాంతం వంటి లెక్కలన్నీ వివరిస్తూ తమ అర్హతలను పరిశీలించాల్సిందిగా వేడుకుంటున్నారు. దీంతో ఆశావహుల్లో వడపోతకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అధిష్టానంతో సంప్రదిస్తున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం మంత్రి వర్గంలో ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్ జిల్లాల నుంచి ఎవరికీ ప్రాతినిధ్యం లేదు. ఈ విస్తరణలో ఆయా జిల్లాలకు కేబినెట్ ప్రాతినిధ్యం ఇవ్వాలని భావిస్తున్నారు

సీఎం. దీంతోపాటు ఆరు బెర్తుల్లో రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశమిచ్చేలా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కేబినెట్ రేస్‌లో రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి వివేక్ సోదరులు, ఎడ్మ బొజ్జు, ప్రేమ్‌సాగర్ రావు ఆశలు పెట్టుకున్నారు. ఇక నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డికి దాదాపు బెర్త్ కన్ఫామ్ అయ్యిందన్నది టాక్. నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ పోటీ పడుతుండగా.. హైదరాబాద్ నుంచి దానం నాగేందర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. వీరిలో ఎవరికి హైకమాండ్ కటాక్షం దక్కుతుందన్న చర్చ సాగుతోంది.

గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం నుంచి నరేందర్ రెడ్డి... ?

కరీంనగర్, సెప్టెంబర్ 14, విద్యా కుసుమం రాజకీయాల్లోకి అడుగు పెడుతుందని వావిలాల నరేందర్ రెడ్డి ప్రకటించారు. పుట్టి పెరిగిన జగిత్యాలలో తొలి రాజకీయ ప్రకటన చేశారు. ట్యూటర్‌గా మొదలైన ప్రస్థానం.. 34 ఏళ్లుగా సక్సెస్ ఫుల్‌గా సాగిందని.. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతగా కొనసాగుతున్నానని చెప్పారు.ఉత్తర తెలంగాణకు గర్వ కారణంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు ఉన్నాయని నరేందర్ రెడ్డి వివరించారు. కేజీ నుండి పీజీ వరకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని.. విద్యార్థులు వారి పేరెంట్స్, శ్రేయోభిలాషుల సూచన మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. శాసన మండలిలో తన వాయిస్ వినిపిస్తానని, ఏ పార్టీకి సంబంధం లేకుండా పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నానని నరేందర్ రెడ్డి వెల్లడించారు.

3 తరాల జనరేషన్‌తో సత్సంబంధాలు కలిగి ఉన్నానని, అందరికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ.. రాజకీయ వేత్తగా ఎదగాలని అనుకుంటున్నట్టు వివరించారు. రాజకీయాల్లోకి వచ్చినా.. విద్యా వ్యవస్థను వదిలేది లేదన్నారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు యధావిధిగా కొనసాగిస్తూ.. రాజకీయంగా రాణిస్తూ రెండు రంగాల్లో డ్యూయల్ రోల్ పోషిస్తానని స్పష్టం చేశారు. 2018లో ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలిసారిగా రాజకీయ రంగప్రవేశం చేసిన నరేందర్ రెడ్డి.. గాంధీభవన్ లో చేరిన తర్వాత కరీంనగర్ లోనూ భారీ ప్రదర్శన చేపట్టారు. ఆ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ టికెట్టు ఖాయమని హామీ లభించడంతో.. నరేందర్ రెడ్డి అందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా పొన్నం ప్రభాకర్ పోటీలో నిలువాల్సి రావడంతో నరేందర్ రెడ్డి తప్పుకున్నారు.

అయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. రాజకీయ పార్టీలన్నింటితోనూ నరేందర్ రెడ్డికి సత్సంబంధాలు ఉన్నా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ బరిలో నిలువాలని యోచిస్తున్నారు.నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజారెడ్డి కరీంనగర్‌లో పేరొందిన వైద్యురాలు. దీంతో వైద్య వర్గాల నుంచి తమకు సహకారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. దశాబ్దాలుగా కరీంనగర్ లో వైద్యరంగంలో సేవలందిస్తున్న డాక్టర్ వనజారెడ్డి.. తనకున్న పరిచయాలు, సన్నిహితులు, సిబ్బంది సహకారం కూడా రాబట్టుకోవచ్చని ఆశిస్తున్నారు. 1991 నుంచి ఇప్పటి వరకు 33 సంవత్సరాల పాటు లక్షన్నరకు పైగా విద్యార్థులు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదువుకున్నారు. వారు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. 90 శాతానికి పైగా గ్రాడ్యుయేట్లు ఉండటం సహజమైనందున పూర్వ విద్యార్థులందరూ కూడా తనకు మద్దతునిస్తారనే విశ్వాసాన్ని నరేందర్ రెడ్డి వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్న టీచర్లు, సిబ్బంది అండగా నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల వారీగా ఉపాధ్యాయులు, తన సన్నిహితులతో సమావేశాలు జరుపుతున్నారు. నరేందర్ రెడ్డి తన అభ్యర్థిత్వం పట్ల సానుకూలత వ్యక్తమైన తర్వాతనే పోటీకి సిద్ధపడ్డారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం దక్కితే.. ఆ పార్టీ పరంగా ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నేతల సహకారంతో మరింత మద్దతు లభించే అవకాశం ఉంది.

కూడా అంచనా వేస్తున్నారు. అదే సమయంలో రెడ్డి సామాజికవర్గానికి మొదటి నుంచి తనవంతుగా సహాయసహకారాలు అందిస్తుండతన పేరిట వీఎన్ఆర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి.. పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు నరేందర్ రెడ్డి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తనకు వీలైనంత మేరకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రానున్న కాలంలో తన ఫౌండేషన్ ద్వారా అత్యధిక ప్రాంతాల్లో పేద ప్రజలకు సేవలందించే దిశగా నరేందర్ రెడ్డి కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు.

రైల్వే స్టేషన్ లో గంజాయి స్వాధీనం ఒకరు అరెస్టు

సికింద్రాబాద్ గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జీఆర్పీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. 4.61లక్షల విలువైన 18.5కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు సికింద్రాబాద్ జీఆర్పీపీ డిఎస్పి ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఇన్ స్పెక్టర్ సాయీశ్వర్ గౌడ్ ఆద్వర్యంలో జరిపిన ఆకస్మిక తనిఖీల్లో ఒడిశాకు చెందిన సుదర్శన్ గంజాయి బ్యాగ్ లతో పట్టుపడ్డాడని డీఎస్పీ తెలిపారు. చాయి అమ్ముకునే సుదర్శన్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమ మార్గాన్ని ఎన్నుకొన్నాడని అందులో భాగంగా ఒడిశాలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి సికింద్రాబాద్ మీదుగా తరలించి గుజరాత్ లో ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. అతడి వద్ద నుండి 4లక్షల 61వేల విలువైన 18.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తరలించినట్లు వెల్లడించారు.

రైతు భరోసా కోసం ఎదురు చూపులు

నల్గొండ, సెప్టెంబర్ 14, తెలంగాణలో రైతాంగానికి సాగు కష్టాలు తప్పడం లేదు. వర్షాభావ పరిస్థితుల వల్ల గత రెండు వ్యవసాయ సీజన్లను రైతులు నష్టపోయారు. ఈ సారి రుతు పవనాలు సరైన కాలంలోరాలేదు.రాష్ట్రంలో వర్షాలు ఒకింత ఆలస్యం అయినా.. ఆగస్టులో కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ల వల్ల ప్రాజెక్టులు అన్నీ నిండిపోయాయి. కాల్వల్లో నీరు పారుతోంది. చెరువులు కుంటలు పూర్తిగా జల కళతో ఉట్టిపడుతున్నాయి.నీరు ఉండటంతో రైతులంతా వ్యవసాయ పనుల్లోకి దిగినా వ్యవసాయం చేసుకోవడానికి అవసరమైన సాగు పెట్టుబడుల్లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన వ్యవసాయ పెట్టుబడుల సాయం ‘ రైతు భరోసా ‘ ఇంకా అందలేదు. 2018 డిసెంబరు నుంచి 2023 డిసెంబరు దాకా రైతుల పేరున ఉన్న రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసే పనిలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే మూడు విడతల్లో రుణాలు మాఫీ చేశామని ప్రకటించింది. అయినా, ఇంకా వేలాది మంది రైతులు అర్హులు అయినా పంట రుణాలు మాఫీ కాలేదు. ఆ వ్యవహారాన్ని చక్కదిద్దే పనిలో ఉన్న ప్రభుత్వం రైతు భరోసాను విస్మరించిందన్న విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ‘ రైతు బంధు ‘ పేర పెట్టుబడుల కోసం ఒక ఎకరాకు, రూ.5వేల చొప్పున ఏటా రూ.10వేలు సాయం చేసేది. కాంగ్రెస్ తమ ఎన్నికల హామీల్లో బాగంగా ప్రధాన హామీగా ఇచ్చిన రైతు భరోసాలో ప్రతీ ఎకరాకు రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు పంట పెట్టుబడి సాయంగా అందిస్తామని పేర్కొంది.రైతు బంధు పేరును అయితే మార్చి రైతుభరోసాగా పేర్కొన్నది కానీ, ఇంకా సరైన విధివిధానాలు రూపొందించలేదు. ఎన్ని ఎకరాల వరకు సాయం అందించాలి..? ఎందరికి అందించాలి..? వంటి వివరాలు సేకరిస్తోంది. గతంలో రైతు బంధు కింద సాగుయోగ్యం కానీ భూములకు, సాగులోలేని భూములకు, కొండలు, గుట్టలతో పాటు, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్లాట్లుగా మారిన వ్యవసాయ భూములు, ఫామ్ హౌజ్ లకు కూడా ధనవంతులైన వారికి రైతు బంధు అందిందన్న విమర్శలతో రైతు భరోసా ను కేవలం అర్హులకే పరిమితం చేయాలని ప్రభుత్వం భావించింది. కానీ, రుణ మాఫీ కార్యక్రమంతో రైతు భరోసా అటకెక్కినట్లు కనిపిస్తోందన్న అభి ప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఉమ్మడి నల్గొండ జిల్లాలో రైతు భరోసా అందాల్సిన రైతుల సంఖ్యపై వ్యవసాయ శాఖ అంచనాకు వచ్చింది. ఉమ్మడి నల్గొండ పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో 11.10లక్షల మంది రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తంగా 21 లక్షల ఎకరాల సాగు భూమికి సాయం అందాల్సి ఉంది.నల్గొండలో 5.50లక్షల మంది రైతులు, సూర్యాపేట జిల్లాలో 3.50లక్షల మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2.10లక్షల మంది రైతులు పంట పెట్టుబడి సాయం రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో రైతు బంధు కింద పెట్టుబడి సాయం అందించడానికి ఎలాంటి పరిమితి (సీలింగ్) లేదు. కానీ, రైతుభరోసాలో 5, 10, 15 ఎకరాల కేటగిరీలుగా విభజించినట్లు చెబుతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదకొండు సార్లు రైతు బంధు అందించారు. కాగా, ఉమ్మడి జిల్లాకు రూ.1450 కోట్ల బడ్జెట్ అవసరం అయ్యేది. ఇపుడు కొత్త ప్రభుత్వం ఎకరాకు రూ.7500 సాయం అందించనున్న కారణంగా జిల్లా రైతు భరోసా కోసం రూ.2175 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. అంటే ప్రతీ సీజన్ కు అదనంగా రూ.725 కోట్లు అదనంగా అవసరం పడుతోంది.దీంతో రైతుల ఖాతాలను వడబోసి, అర్హులను గుర్తించే పనిని జరుగుతోంది. రైతు బంధు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ ఇప్పటికే నివేదిక కూడా అందించింది. నిదుల కొరత లేదా, రైతు రుణ మాఫీపైన మాత్రమే ద్రుష్టి పెట్టడం వల్ల రైతు బంధు కింద పంట పెట్టుబడి సాయం అందించడంలో ఆలస్యం జరుగుతోందని అనిపిస్తోందని, వ్యవసాయ సీజన్ పూర్తయ్యాక సాయం అందిస్తారా అన్న ప్రశ్నలు రైతు సంఘాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి.

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీతో పాటు కార్పొరేటర్ల పై కేసు నమోదు

హైదరాబాద్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వివాదం రోజుకో మలుపు తిరుగుతుంది. వీరిద్దరి వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి ఘటనలో పోలీసులు చర్యలు ప్రారంభించారు. ఎమ్మెల్యే గాంధీతో పాటు 30 మందిపై కేసు నమోదు చేశారు. వారిలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు. వీరిపై బీఎన్ఎస్ సెక్షన్లు 189, 191(2), 191(3), 61,132,329,333,324(4)324(5)351(2) రీ/వి 190 కింద గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అలాగే ఎఫ్ఐఆర్ నెంబర్ 1393 కింద శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులపై బీఎన్ఎస్ 190 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.

నేడు అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం

'ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ఏకైక పాత్ర పోషించేదే ప్రజాస్వామ్యం'
అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవ శుభాకాంక్షలు
VOTE

అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబరు 15న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ప్రజల్లో ప్రజాస్వామ్య సూత్రాలను ప్రోత్సహించడం, అవగాహన కలిపించాలన్నా ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం జరుపబడుతుంది. ప్రజాస్వామ్య సూత్రాలు, ప్రజాస్వామ్య ప్రభుత్వ అంశాలు, ప్రజాస్వామ్యం యొక్క అంతర్జాతీయ పరిధిని ధృవీకరించేందుకు ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు) ఆధ్వర్యంలో 1997, సెప్టెంబరు 16న ఈజిప్టు రాజధాని కైరోలో జరిగిన సమావేశంలో ప్రజాస్వామ్యంపై సార్వత్రిక ప్రకటన వెలువడింది. కొత్త, పునరుద్ధరించబడిన ప్రజాస్వామ్య దేశాలపై అంతర్జాతీయ సమావేశాలు 1988లో ప్రారంభం అయ్యాయి. 2006లో ఖతార్ లోని దోహాలో జరిగిన అంతర్జాతీయ ప్రజాస్వామ్య సమావేశాలు ఆరవ సమావేశం (ఐసిఎన్ఆర్‌డి -6) లో అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించడం జరిగింది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య తీర్మానం యొక్క ముసాయిదాను రూపొందించడంలో ఖతార్ ముందడుగు వేసి, సభ్యదేశాలతో సంప్రదింపులు జరిపింది. చివరకు ఐపియు సూచనమేరకు 2007, నవంబరు 8న జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రతి సంవత్సరం సెప్టెంబరు 15వ తేదీన అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవంను నిర్వహించాలని తీర్మానించి, 2008 నుండి అమలుచేయడం జరిగింది.సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక తేడాలు లేకుండా ప్రపంచంలోని ప్రజలందరూ ఒకే విధమైన విలువలపైన ఆధారపడి జీవితాలను గడిపే హక్కు కలిగించడమే దీని లక్ష్యం

చేతగాని సీఎం రేవంత్ వల్లే ఇదంతా?

హైదరాబాద్ తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్ర లాగా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం అయన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసానికి వచ్చారు. అక్కడ అయన మీడియాతో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షలు రుణమాఫీ అని చెప్పి,రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను మోసం చేసిండు రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి స్వయంగ ఎమ్మెల్యేల ఇంటికి చేరి కాళ్లు పట్టుకొని మరి కండువాలు కప్పుతాడు. పది మంది ఎమ్మెల్యేలు పోయారు ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుండి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతారు హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్ లో భయం మొదలైందని అన్నారు.ఫిరాయింపులపై స్పీకర్ ని కలిసి సుప్రీంకోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేసినం. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసిందే కౌశిక్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ తరపున హైకోర్టు జస్టిస్ కి కృతజ్ఞతలు చెబుతున్న. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపడి చావు డప్పులు కొట్టండి అని మాట్లాడి0దే రేవంత్ రెడ్డి. హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపుడి గాంధీని పీఏసీ చైర్మన్ గా నియమిస్తూ ప్రకటన చేశారు.ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కుతూ ఎలా చేస్తారు అని ప్రశ్నిస్తే పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటి మీద దాడికి దిగారు.ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడు లేదు.ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా వచ్చారు.శాతగాని ముఖ్యమంత్రి వల్లనే ఇదంతా జరుగుతుంది. రేపు జరగరానిది జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారు. ముఖ్యమంత్రి ఎక్కడ ఉన్నాడో తెలియదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇప్పటికైన చెప్పాలి ఏ పార్టీలో ఉన్నారో. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారు. నీలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులను చూశాం. పైశాచిక ఆనందం కోసమే ఇదంతా రేవంత్ చేస్తున్నాడు. ఇవన్నీ తిరిగి రేవంత్ కి తిరిగి చుట్టుకుంటాయి. అధికారం ఎవరికి శాశ్వతం కాదు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలం అయిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిజిపి ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మా ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి అర్ధరాత్రి వరకు తిప్పితే తెలంగాణ ప్రజలు మొత్తం మా వెంట నిలిచారు.ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారు. నిన్న మముల్ని హౌజ్ అరెస్ట్ చేసి గాంధీని రక్షణ కల్పించారు. గాంధీని హౌజ్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావు కాదు. హైదరాబాద్ లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా మెయింటైన్ చేసామని అన్నారు. హైదరాబాద్ లో ఉన్న ప్రజలు అందరు మా వాళ్లే. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు ఇప్పుడు ఉండవు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ లో ఎందుకు చేరావ్ దిక్కుమాలిన పీఏసీ పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడిన గాంధీకి సిగ్గుండాలి. ఒక్కసారి నియోజకవర్గ ప్రజలను అడిగితే గాంధీ ఏపార్టీలో ఉన్నాడో చెబుతారని అన్నారు.

అపర భగీరథుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

-నేడు ఆయన జయంతి

-నేడు నేషనల్ ఇంజనీర్స్ డే



ఇంకొద్ది క్షణాల్లో ఈ వంతెన కూలిపోతున్నది...రైలును ఆపండి అంటూ కేకలు వేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన సునిశిత మేధావి వె??క్షగుండం విశ్వేశ్వరయ్య. మేం మాటలతో కాలయాపన చేశాం...మీరు నిరంతర క్రియాశూరులై నవభారత నిర్మాణా నికి కృషి చేసిన మహనీయులం టూ 1961 సెప్టెంబర్ 15న బెంగుళూరులో జరిగిన విశ్వేశ్వరయ్య శతాబ్ది వేడుకల్లో అప్పటి ప్రధాని నెహ్రూ చేత ప్రశంసలు పొందిన అపర భగీరథుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య..

మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకు లు బేస్తవారపేట మండలం మోక్షగుండం గ్రామానికి చెందినవారే. శ్రీనివాసశాస్త్రి, వెంకటలక్ష్మమ్మలకు 1861 సెప్టెంబర్ 15న విశ్వేశ్వరయ్య జన్మించాడు. తల్లిదండ్రులు మోక్షగుండం గ్రామం నుంచి కర్నాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా చిక్‌బల్లాపూ ర్ సమీపంలోని ముద్దనహళ్లికి వెళ్లి స్థిరపడ్డారు. ప్రాథమిక విద్య చిక్‌బల్లాపూర్‌లో సాగింది. తన 15వ ఏటనే తండ్రిని కోల్పో యిన విశ్వేశ్వరయ్య మేనమామ రామ య్య ప్రోత్సాహంతో బెంగుళూరు సెంట్రల్ కాలేజిలో 1880లో ఎం.ఎలో ప్రథమస్థానంలో పాసయ్యాడు. గణితంలో ప్రతిభ కలి గిన విశ్వేశ్వరయ్యను మైసూరు రాజ్య దివాను రంగయ్య గుర్తించి ప్రభుత్వానికి సిఫారసు చేసి స్కాలర్‌షిప్ ఇప్పించారు. ఆ ఉపకార వేతనంతో ఆయన పూణే వెళ్లి ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. దీంతో బొంబా యి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పబ్లిక్ వర్క్స్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమించింది. మరుసటి ఏడాది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆంగ్లపాలకులు విశ్వేశ్వరయ్య కార్యదీక్షను గుర్తించి ప్రపంచ జలాశయాల్లో ఒక్కటైన సుక్కూర్‌బరాజ్ నిర్మాణానికి ఇంజనీర్‌గా నియమించారు. దీంతో సింధూనది నీరు సుద్నోరుకు చేరేలా చేశాడు. ఆ నది నీరు వడగట్టడానికి ఒక వినూత్న విధానం రూపొందించారు. దాహరి దగ్గర నంబనది మీద సైఫన్ పద్ధతిన కట్ట నిర్మించారు. అక్కడ విశ్వేశ్వరయ్య మేధాశక్తితో ఆటో మేటిక్ గేట్లు నిర్మించి సమస్య తొలగించి అందరిని ఆశ్చర్యపరచారు. 1909లో మై సూర్ ప్రభుత్వం ఆయనను చీఫ్ ఇంజనీర్ గా నియమించింది.

నీటి వృధాను అరికట్టేలా చర్యలు

కృష్ణరాజసాగర్ డ్యాం డిజైన్ ఆయన ఆధ్వర్యంలోనే నిర్మాణం జరిగింది. దేశం లోనే తొలిసారిగా నీటి వృధాని అరికట్టేం దుకు నూతన చర్యలను చేపట్టారు. వర్షపు నీటిని ప్రాజెక్టుల ద్వారా నిలుపుదల చేయడం, ప్రవ హించే నీటిని అనకట్టలు, ఉక్కు తలు పుల ద్వారా అరికట్టడానికి రూపకల్పన చేసి తన ఆధ్వర్యంలోనే నిర్మా ణాలు చేపట్టారు. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ డ్రైనేజీ పద్ధతులకు రూప కల్పన చేసిందీ కూడా ఆయనే. ప్రముఖ ఇంజనీర్లు అయిన కె.ఎల్.రావు, జాఫర్ అలీలు కూడా ఆయన సహాయ సహకారా లు తీసుకున్న వారే. విశ్వేశ్వరయ్యకు 1948 లో మైసూర్ ప్రభుత్వం డాక్టరేట్ ఎల్.ఎల్. డి ఇచ్చి సత్కరించింది. అలాగే బాంబే, కలకత్తా, బెనారస్, అలహాబాద్ తది తర యూనివర్శిటీలు డాక్టరేట్ పుర స్కారాలను అందజేశాయి. భారత ప్రభుత్వం 1955లో భారతరత్న అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించింది. ఆయన ఇండి యన్ ఇరిగేషన్ కమిషన్ సభ్యులుగా, కర్నా టకలో చీఫ్ ఇంజనీరుగా అనేక బాధ్య తలను నిర్వహించి సివిల్ ఇంజనీరిం గ్‌లో అప్పట్లోనే నూతన వరవడులను సృష్టించి ప్రపంచ స్థాయిలో రికార్డులు సాధించారు. ఏప్రిల్ 12న 1962 లో విశ్వేశ్వరయ్య దివంతులయ్యారు. అయితే ఆయన పుట్టినరోజు సెప్టెంబర్ 15వ తేదీన ఇంజనీర్స్ డేగా జరుపుకుంటున్నారు. ఆయన పూర్వీకులు పూజించే దేవాలయం మోక్షగుండం ముక్తేశ్వరాలయం నేటికి భక్తులతో ప్రత్యేక పూజ లు అందుకుంటుంది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకుల గ్రామం మోక్షగుండం గ్రామస్థులంటే కర్నాటక రాష్ట్రంలో చాలా గౌరంగా చూస్తారు. విశ్వేశ్వరయ్య 102 సంవత్సరాలు జీవించి ఇంజనీరింగ్ రంగానికే పితామహుడయ్యారు.

మణుగూరు లో పౌర హక్కుల సంఘం నేతలు అరెస్ట్

అశ్వాపురం పోలీస్ స్టేషన్ కు తరలింపు

భద్రాద్రి కొత్తగూడెం కరకగూడెం మండలంలోని రఘునాథపాలెం లో సెప్టెంబర్ 5 జరిగిన భారీ ఎన్కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందిన సంఘటనపై, రాష్ట్ర పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ జనరల్ సెక్రెటరీ నారాయణ మరో నాలుగురు తో కలిసి కరకగూడెం బయలుదేరి వెళుతుండగా మణుగూరులోని హనుమాన్ టెంపుల్ వద్ద ఉదయం 7 గంటలకు సిఐ సతీష్ కుమార్ పోలీస్ సిబ్బంది ఆరుగురిని అదుపులోకి తీసుకొని ప్రైవేట్ స్కూల్ బస్సులో అశ్వాపురం పోలీస్ స్టేషన్ తరలించారు. అశ్వాపురం ప్రాంతంలో సిఐ అశోక్ రెడ్డి మరో ఆరుగురిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. మీడియాని అనుమతించకుండా గేటుకు తాళాలు వేసి పై అధికారులు మీడియాని అనుమతించవద్దని తెలిపారన్నారు.

నిరుపేద వ్యాపారులకు కో- ఆపరేటివ్ సొసైటీల ద్వారా మేలు జరగాలి

-రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియ్యాబానీ, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి నిరుపేద వ్యాపారులకు కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా మేలు జరగాలని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబానీ, శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ నూతన కార్యాలయాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద వ్యాపారులను ఆర్థికంగా ఆదుకొని వారి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునే దిశగా కార్యక్రమాలు నిర్వహించాలని సొసైటీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మజాహర్ ఖాస్మి,అతిఖుర్ రహమాన్, అబ్దుల్ రహమాన్, పెద్దపెల్లి మ్యాక్స్ అధ్యక్షులు ఎస్ డబ్ల్యూ ఆయాజ్, సాహిద్ అహ్మద్, జమీర్, ఆదిల్ మరియు పి మ్యాక్స్ సభ్యులు పాల్గొన్నారు.

కుప్పం యూనివర్సిటీ సిబ్బందికి జీతాలు విడుదల

అమరావతి గత 5 ఏళ్లలో జగన్ సర్కారు నిర్వీర్యం చేసిన ఉన్నత విద్య రంగాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. . కుప్పం ద్రవిడ యూనివర్శిటీ సిబ్బందికి ఏడాది నుంచి జీతాలు నిలిపివేసి రాక్షసానందం పొందారు. ఈ విషయాన్ని అక్కడి ఉద్యోగులు నా దృష్టికి తెచ్చిన వెంటనే పెండింగ్ జీతాలు రూ.2.86 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు.

సింహాచలంలో వైభవంగా పవిత్రోత్సవాలు

సింహాచలం దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలోఅత్యంత వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి సింగాల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో స్థానాచార్యులు డాక్టర్ టీపి రాజగోపాల్, ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు వైదిక సిబ్బంది వేద పండితులు నాదస్వర వేద మంత్రాలు నడుమ శుక్రవారం రాత్రి 7 గంటలకు పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో పవిత్రోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఆలయంలో సెప్టెంబర్ 13 నుంచి 16 వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. సెప్టెంబర్ 13 న అంకురార్పణంతో ఈ ఉత్సవాలు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సింగల శ్రీనివాసమూర్తి దంపతులు తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

టీ బదులు పురుగు మందు

తాగి వృద్ధుల మృతి

రాజమండ్రి, సెప్టెంబర్ 14,ఆ వృద్ధురాలికి సరిగ్గా కళ్లు కనిపించవు. టీ పొడి అనుకుని పొరపాటున పురుగుల మందుతో టీ తయారు చేసింది. దీన్ని తాగిన ఆ వృద్ధ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఊహించని ఈ విషాద ఘటన తూర్పుగోదావరి జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజానగరం మండలం పల్లకడియం గ్రామంలో వెలుచూరి గోవింద్ (75), అప్పాయమ్మ (70) అనే వృద్ధ దంపతులు నివసిస్తున్నారు. అప్పాయమ్మకు కంటి చూపు సరిగ్గా లేక టీ పొడి అనుకుని పురుగుల మందు ప్యాకెట్ ఓపెన్ చేసి దాంతో టీ పెట్టింది. ఆ టీ ఇద్దరూ తాగగా కొద్దిసేపటికి నోటి నుంచి నురగలు వచ్చి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని గమనించిన స్థానికులు వారిని వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దంపతులు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడతాం

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి

LIONS CLUB
MANPUR
STRICT 320-6
SHAKTI
SHAKTI

కమాన్ పూర్ లైన్స్ క్లబ్ ద్వారా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడతామని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లైన్ సాన రామకృష్ణారెడ్డి అన్నారు.

శనివారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి ఆదర్శనగర్ లో గల సాన గార్డెన్లో జూలపల్లి గ్రామానికి చెందిన ఇరుగు రాళ్ల శ్రీజ, ఇరుగు రాళ్ల రజిత, లకు లైన్స్ క్లబ్ ద్వారా కుట్టు మిషన్లను అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇటీవల కంటి ఆపరేషన్లు, నిరుపేదలకు ఆర్థిక సహాయం, వంటి ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లైన్స్ క్లబ్ సభ్యులు లయన్ అనవేన లక్ష్మీరాజ్యం లైన్ బండ సాయి శంకర్, లైన్ జబ్బార్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీచౌక్ గణేషుని వద్ద ప్రత్యేక పూజలు

నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో గణేష్ నవరాత్రుల్లో భాగంగా నెలకొల్పిన గణనాథుని వద్దకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విచ్చేసి శనివారం దర్శించుకున్నారు. అనంతరం ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కి వేద పండితులు ఆశీర్వచనం అందించారు. మంథని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ గణనాథుని మంత్రి శ్రీధర్ బాబు వేడుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబును గాంధీ చౌక్ ఉత్సవ సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఓల్లాల అశోక్, ఆర్థిక కార్యదర్శి సిరిపురం రమేష్,మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య,కౌన్సిలర్ వికే రవి, మాజీ ఎంపీటీసీ ఓడ్నాల ప్రవల్లిక, వీధి పెద్దలు సిరిపురం వెంకటేశం, రేపాల ఉమాదేవి, కొమురోజు శ్రీనివాస్, కజ్జం శంకర్, కొమురోజు వేణు, రేపాల రమేష్, మధూకర్, సుమన్, ఒల్లాల వెంకన్న, కొమురోజు సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మాజీ ఎంపీపీ కొండా శంకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

విశాఖ రైల్వే స్టేషన్ సమీపంలో

వ్యక్తి అనుమానస్పద మృతి

విశాఖపట్నం విశాఖ రైల్వే స్టేషన్ దగ్గర ఒక వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. ఎనిమిదవ నెంబర్ ఫ్లాట్ ఫారం అవుట్ సైడ్ ట్రాక్ పక్కన ఘటన జరిగింది. వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని కనిపించాడు. కంచరపాలెం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కూన వెంకటేష్ కు మంత్రి పొన్నం నివాళులు

హైదరాబాద్ సీనియర్ రాజకీయ నాయకులు కూన వెంకటేష్ గౌడ్ ఆకస్మిక మృతి తో శనివారం గాజుల రామారం లోని అయన నివాసానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి కూన వెంకటేష్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తరువాత అయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..

అగోరా వేషాలతో విన్యాసాలు

హైదరాబాద్ గణేష్ వేడుకల్లో నిర్వాహకులు రానురాను వింతపోకడలకు పాల్పడుతున్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించాల్సిన వినాయక చవితి నవరాత్రి వేడుకలను కొందరు నిర్వాహకులు వింతగా నిర్వహిస్తున్నారు. తార్నాక లోని విజయపురి కాలనీ లో వినాయక మండప నిర్వాకులు అగోర వేషధారణలతో ఉన్న కొందరిని తీసుకొచ్చి పాములతో భయంకరంగా చేలాగాటలాడుతూ విన్యాసాలు చేశారు. సమాచారం అందుకున్న లాలాగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వేషదారులను అదుపులోకి తీసుకున్నారు.

ఖైరతాబాద్ మహా గణపతిలో పోటెత్తిన భక్తులు

హైదరాబాద్ వరుసగా సెలవులు ఉండడంతో ఉదయం నుండి ఖైరతాబాద్ సప్తముఖ మహా శక్తి గణపతి ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తు తరలివచ్చారు. శనివారం ఉదయం నుంచి రద్దీ పెరుగుతోంది. ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలలో భక్తుల జనసందోహంతో నిండిపోయింది. వచ్చిన భక్తులను పోలీసులు త్వరగా దర్శనం చేపించి ముందుకు కదిలిస్తున్నారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా సిసి కెమెరా ద్వారా ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తున్నారు. ఆకతాయిల నుండి మహిళకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేకంగా షి టీమ్స్ ఏర్పాటు చేసారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు రాకుండా ప్రత్యేకమైన పార్కింగ్ ఏర్పాట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు చేసారు

ట్రాఫిక్ వలంటీర్లుగా ట్రాన్స్ జెండర్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 14, హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతున్న క్రమంలో ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయడంలో ట్రాన్స్‌జెండర్లను వాలంటీర్స్‌గా ఉపయోగించుకోవాలని.. హోంగార్డ్స్ తరహాలోనే వారికి కూడా ఉపాధి కల్పించాలని అన్నారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, క్లీనింగ్, ట్రాఫిక్ అంశాలపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.

సినిమా

హాలీవుడ్‌లో దేవర ప్రీమియర్

ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. దేవర రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో 'దేవర పార్ట్ 1'లోని సాంగ్స్ అన్నీ చార్ట్ బస్టర్‌గా నిలిచాయి. రీసెంట్‌గా ముంబైలో గ్రాండ్ లెవల్లో ట్రైలర్‌ను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఈ ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అన్నీ భాషల్లో కలిపి మిలియన్స్ వ్యూస్‌తో ట్రైలర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. దీంతో ఇప్పటికే సినిమాపై ఉన్న అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో 'దేవర' ప్రీమియర్ షోను సెప్టెంబర్ 26 సాయంత్రం ఆరున్నర గంటలకు బియాండ్ ఫెస్ట్‌లో హాలీవుడ్, లాస్ ఏంజిల్స్‌లోని ఐకానిక్ ఈజిప్షియన్ థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. బియాండ్ ఫెస్ట్ ఘనమైన సినిమా చరిత్రను కలిగిన ప్రతిష్టాత్మకమైన సినిమా వేదిక. ఇలాంటి వేదికలో రెడ్ కార్పెట్ ఈవెంట్ జరగటం గొప్ప విషయం. అలాగే ఇక్కడ ప్రీమియర్ కాబోతున్న తొలి భారతీయ సినిమాగా 'దేవర' అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సినీ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 27న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

సంక్రాంతికి రవితేజ ప్లేస్‌లో బాలయ్య..!

2025 సంక్రాంతికి రిలీజ్ అవబోతున్న సినిమాల రిలీజ్ షెడ్యూల్ రెడీ అవుతుంది. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సంక్రాంతి కానుకగా రాబోతుంది.ఈ సినిమా తర్వాత వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం అనే టైటిల్ తోనే సినిమా చేస్తున్నారు. అది పొంగల్ కి రిలీజ్ ఫిక్స్ చేశారు. అసలైతే ఈసారి సంక్రాంతికి మాస్ మహరాజ్ రవితేజ సినిమా కూడా రిలీజ్ చేయాలని అనుకున్నారు. సితార బ్యానర్ లో భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ షూటింగ్ లో రవితేజ భుజానికి గాయం అవ్వడం వల్ల ఆయన 6 వారాలు రెస్ట్ తీసుకోనున్నారు. అందుకే రవితేజ సినిమా సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్నట్టే అని తెలుస్తుంది. ఐతే రవితేజ ప్లేస్ లో బాలయ్య సినిమా వచ్చే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తుంది. బాలకృష్ణ కె ఎస్ బాబీ కాంబో సినిమా సెట్స్ మీద ఉంది. ఎన్బీకే 109వ సినిమాగా రాబోతున్న ఈ సినిమా అసలైతే డిసెంబర్ రిలీజ్ అనుకున్నా కూడా అది ఇప్పుడు సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. సో సంక్రాంతికి సీనియర్ స్టార్స్ చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ లు రాబోతున్నారు. వీరిలో ఎవరు విజేతగా నిలుస్తారన్నది చూడాలి. అంతకుముందు చాలాసార్లు చిరు, బాలయ్య, వెంకటేష్ బాక్సాఫీస్ దగ్గర పోటీ పడ్డారు. సంక్రాంతి టైం లో కూడా ఒకటి రెండు సార్లు తల పడ్డారు. స్టార్ సినిమాల రిలీజ్ డేట్ వ్యవహారం అంతా కన్ ఫ్యూజింగ్ గా ఉంటుంది. ఐతే ప్రస్తుతానికి ఈ మూడు సినిమాలు సంక్రాంతికి ఫిక్స్ అవగా వీటిలో ఏది ఫైనల్ అవుతుంది అన్నది చూడాలి.

మన్యం ధీరుడు రిలీజ్‌కి రెడీ

ఆర్.వి.వి. మూవీస్ పతాకంపై ఆర్.పార్వతీదేవి సమర్పణలో నరేష్ డెక్కల దర్శకత్వంలో ఆర్ వి వి సత్యనారాయణ నటించి, నిర్మించిన చిత్రం 'మన్యం ధీరుడు'. అల్లూరి సీతారామరాజు పాత్రలో ఆర్ వి వి సత్యనారాయణ అత్యంత అద్భుతంగా నటన ప్రదర్శించిన ఈ చిత్రాన్ని ఈనెల 20వ తేదీన విడుదల చేయబోతున్నారు. అరుకు, పాడేరు, హిమాచల్‌ప్రదేశ్, కాశ్మీర్‌లోని అందమైన ప్రదేశాలలో చిత్ర నిర్మాణం పూర్తి చేసుకుంది. అల్లూరి సీతారామరాజు నిజ రూప చరిత్రను వెండి తెరపై అవిష్కరించడానికి ఆర్ వి వి సత్యనారాయణ గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం, విలు విద్యలో శిక్షణ తీసుకున్నారు. యదార్ధ సన్నివేశాలు, యదార్ధ సంఘటనలు ప్రజలకి అందించాలనే సంకల్పంతో ఈ చిత్రాన్ని నిర్మించారు. బానిస సంకెళ్ళు తెంచుకుని బ్రిటీష్ తెల్ల దొరల పాలనకు చరమగీతం పాడే సన్నివేశాలు ఒళ్లు గగుర్పొడిచే విధంగా ఉంటాయి. ఈ చిత్రం కోసం భారీ ఖర్చుతో ఒక ఊరినే నిర్మించారు. అక్కడ చిత్రీకరించిన సాహసోపేత సన్నివేశాలు ఎన్నో మన కళ్ళకు కట్టినట్టు చూపించే చిత్రమిది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే రీతిలో ఈచిత్రాన్ని తీర్చిదిద్దారు. ఈ సినిమా అందర్నీ మెప్పింస్తుందనే నమ్మకాన్ని చిత్ర బృందం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి సంగీతం: పవన్ కుమార్, కెమెరా : వినీత్ ఆర్య, ఫరూక్, ఎడిటర్: శ్యామ్ కుమార్.

11 రోజులు ఫుట్‌పాత్‌పై పడుకున్నా..

'ఉయ్యాల జంపాలా'లో హీరోగా నటించి అందరినీ మెప్పించారు రాజ్ తరుణ్. ఆ సినిమాకు గాను ఉత్తమ నటుడిగా అవార్డును సొంతం చేసుకున్నారు. తాజాగా రాజ్ తరుణ్ తాను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లను గుర్తుచేసుకున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా సినీ పరిశ్రమకు వచ్చినట్లు తెలిపారు. రాజ్ తరుణ్ తాజా చిత్రం 'భలే ఉన్నాడే'. ఈ సినిమా ప్రచారంలో పాల్గొన్న ఆయన కెరీర్ తొలినాళ్ల గురించి తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి హీరోగా మారడానికి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. 'నన్ను ఎవరైనా గుర్తించి ఇండస్ట్రీకి పిలవాలని ఎంతో కష్టపడ్డాను. నాకు వైజాగ్ తప్ప మరో ఊరు తెలియదు. 52 షార్ట్ ఫిల్మ్‌లు తీసిన తర్వాత రామ్మోహన్ గారు చూసి పిలిచారు. రూ.3000కు అసిస్టెంట్ డైరెక్టర్‌గా జాయిన్ అవ్వమన్నారు. స్క్రిప్ట్ రాసిన తర్వాత సీన్ గురించి చర్చించేవారు. ప్రతీ సీన్ ఇంకా బాగా రాస్తే బాగుండేది అనిపించేది. అదే చెప్పాను. నేను ఉంటే స్క్రిప్ట్ వర్క్ ముందుకుసాగదని తీసేశారు. దీంతో ఏం చేయాలో అర్థం కాలేదు. సినిమాల్లో పనిచేయాలని బీటెక్ కూడా వదిలేసి వచ్చాను. అద్దె కట్టడానికి కూడా డబ్బులు లేక ఫుట్‌పాత్‌పై పడుకున్నాను. 11 రోజులు అక్కడే ఉన్నాను. ఆ తర్వాత మళ్లీ రామ్మోహన్ గారే పిలిపించారు. నాకప్పుడు 20 ఏళ్లు. ఎలాగైనా ఇండస్ట్రీలో సెటిల్ అవ్వాలనే పట్టుదలతో రైటర్‌గా పనిచేశాను. ఆ తర్వాత హీరోగా అవకాశం వచ్చింది' అని చెప్పారు.

బియాండ్ ఫెస్ట్‌లో ఎన్టీఆర్ 'దేవర'

మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అనేక సంచలనాలను క్రియేట్ చేస్తోంది. దేవర ప్రీమియర్ షోను సెప్టెంబర్ 26 సాయంత్రం ఆరున్నర గంటలకు బియాండ్ ఫెస్ట్‌లో హాలీవుడ్, లాస్ ఏంజిల్స్‌లోని ఐకానిక్ ఈజిప్షియన్ థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. బియాండ్ ఫెస్ట్ ఘనమైన సినిమా చరిత్రను కలిగిన ప్రతిష్టాత్మకమైన సినిమా వేదిక. ఇలాంటి వేదికలో రెడ్ కార్పెట్ ఈవెంట్ జరగటం గొప్ప విషయం. అలాగే ఇక్కడ ప్రీమియర్ కాబోతున్న తొలి ఇండియన్ సినిమాగా దేవర అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సినీ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. దేవర టీమ్‌తో పాటు హై ఫై ప్రొఫైల్ ఉన్న వ్యక్తులు పాల్గొంటుండటం అనేది ప్రపంచ వేదికపై దేవర ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయనుంది. ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న జాన్వీ కపూర్ హీరోయిన్. సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. ఇంకా ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, అజరు, గెటప్ శీను తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 27న దేవర చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

తమ్ముడు ఖైదీ అన్నయ్య జైలు..?

కోలీవుడ్ స్టార్ సూర్య ప్రస్తుతం కంగువ సినిమాతో త్వరలో ప్రేక్షకులను పలకరించబోతున్నారు. ఈ సినిమా మీద సూర్య చాలా నమ్మకంగా ఉన్నారు. శివ డైరెక్షన్ లో తెరకెక్కిన కంగువ సినిమా అసలైతే అక్టోబర్ 10న దసరా కానుకగా రిలీజ్ అవ్వాల్సి ఉన్నా రజిని వేటయ్యన్ కోసం ఆ సినిమాను వాయిదా వేసుకున్నారు. సినిమాను నవంబర్ 14న రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. ఈ సినిమా తర్వాత సూర్య కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ చూసి ఫ్యాన్స్ మరోసారి వింటేజ్ సూర్యని చూస్తామని గట్టిగా ఫిక్స్ అయ్యారు. సూర్య 44 గా ప్రచారంలో ఉన్న ఈ సినిమా టైటిల్ జైలు అని పెట్టబోతున్నారట. ఈ సినిమాలో సూర్య గ్యాంగ్ స్టర్ గా కనిపించనున్నారు. సూర్య 44 సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాలో నందితాదాస్ కూడా నటిస్తుందని కోలీవుడ్ వర్గాల సమాచారం. కార్తీ లోకేష్ కనకరాజ్ కాంబోలో ఖైదీ సినిమా రాగా ఇప్పుడు సూర్య కార్తీక్ సుబ్బరాజ్ కాంబోలో జైలు సినిమా వస్తుంది. ఈ సినిమాలో సూర్యతో పాటు కార్తీ కూడా స్పెషల్ క్యామియో రోల్ చేస్తున్నట్టు సమాచారం. సూర్య కార్తీ ఇద్దరు కలిసి కనిపిస్తే ఫ్యాన్స్ కు మంచి ట్రీట్ అందిస్తారని చెప్పొచ్చు. సూర్య 44 కచ్చితంగా ఫ్యాన్స్ కి సూపర్ ట్రీట్ అందిస్తుందని అంటున్నారు. మరి ఈ సినిమా ఎలా ఉంటుందో రిలీజ్ అయితేనే గానీ తెలియదు.

మనసున్న తల్లి కథ

ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే కుటుంబ కథతో 'తల్లి మనసు' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రమిది. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం రెండు పాటలతో పాటు 80 శాతం పూర్తయింది. ఈ సందర్భంగా నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, 'ఇంకో పాటతో పాటు మిగతా టాకీ పార్ట్ చిత్రీకరించడంతో ఈ నెలాఖరుకు షూటింగ్ మొత్తం ముగుస్తుంది. మా నాన్న చిత్రాల స్థాయికి తగ్గట్టుగా చక్కటి కథ, కథనాలతో తీస్తున్న చిత్రమిది. ఇటువంటి కథాబలం ఉన్న మంచి చిత్రాన్ని తీస్తుండటం పట్ల సోషల్ మీడియాలో విశేషమైన స్పందన, అభినందనలు లభించటం ఆనందంగా ఉంది' అని తెలిపారు. 'ఫ్యామిలీ ప్రేక్షకులతో పాటు యూత్‌ను ఆకట్టుకునేలా ఈ చిత్రం ఉంటుంది' అని చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య చెప్పారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ,'వాస్తవ జీవితానికి దగ్గరగా, ఓ మధ్య తరగతి తల్లి పడే తపన, సంఘర్షను ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని అన్నారు.

క్రీడలు

45 బంతుల్లో 139.. ఒక్కడే ఓడించాడు?

ఇండియన్ క్రికెట్లో కొత్త ప్రతిభకు కొదవ లేకుండా పోయింది అన్న విషయం తెలిసిందే. ఇక భారత్లో క్రికెట్ కి ఉన్న క్రేజ్ దృశ్య ఎంతో మంది యువకులు ఇక బంతి బ్యాట్ వైపుగా అడుగులు వేస్తూ ఉన్నారు. ఈ క్రమంలోనే క్రికెట్ నే ఫ్యాషన్ గా మార్చుకుంటూ ముందుకు సాగుతూ టీమ్ ఇండియా తరఫున ప్రాతినిధ్యం వహించాలని ఎంతగానో ఆశ పడుతున్నారు. ఇక ఇలా లక్ష్యాన్ని చేరుకునేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకుంటున్నారు. దేశవాళీ క్రికెట్లో జరిగే టోర్నీలలో అదరగొడుతున్నారు అని చెప్పాలి. అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకుంటూ టాక్ ఆఫ్ ది ఇండియన్క్రికెట్ గా మారి పోతున్నారు. అయితే గత కొంత కాలం నుంచి ఎంతోమంది యంగ్ ప్లేయర్లు బ్యాటింగ్లో సృష్టిస్తున్న విధ్వంసం ఇండియన్క్రికెట్ ప్రేక్షకులందరికీ కూడా ఆశ్చర్యపరుస్తూ ఉంది అన్న విషయం తెలిసిందే. తాను టీమిండియా ఫ్యూచర్ అనే విషయాన్ని కేవలం మాటలతో కాదు.. తమ ఆట తీరుతోనే నిరూపిస్తూ ఉన్నారు. అయితే ఇక్కడ ఇలాంటి ఒక విధ్వంసకరమైన ఇన్నింగ్స్ ఇండియన్క్రికెట్ లో హాట్ టాపిక్ గా మారిపోయింది. యువ ఆటగాడు వీరోచితమైన సెంచరీ గురించి ప్రస్తుతం అందరూ మాట్లాడుకుంటున్నారు. కేరళక్రికెట్ లీగ్ లో త్రిశూర్ టైటాన్స్ ఆటగాడు విష్ణు వినోద్ బ్యాటింగ్ విధ్వంసం ప్రోత్సహించాడు. అలిప్పీ రేపిల్స్ తో జరిగిన మ్యాచ్లో 65 బంతుల్లోనే 139 పరుగులు చేశాడు. ఇందులో 17 సిక్సర్లు ఐదు ఫోర్లు ఉన్నాయి. తొలత అలిపి 20 ఓవర్లలో 181 / 6 పరుగులు చేయగా.. వినోద్ వీర విహారం తో త్రిశూర్ జట్టు 12.4 ఓవర్ల లోనే లక్ష్యాన్ని చేరుకుంది. కాగా అతన్ని ముంబై ఇండియన్స్ 20 లక్షలకు కొనుగోలు చేసింది. అంతకుముందు ఢిల్లీ, సన్రైజర్స్ జట్ల తరఫున కూడా అతను ప్రాతినిధ్యం వహించాడు.

ధోనీ తర్వాతే నా రిటైర్మెంట్..

మాజీ టీం ఇండియా స్పిన్నర్ పీయూష్ చావ్లా తన రిటైర్మెంట్ గురించి చాలా ఆసక్తికరమైన సమాధానం ఇచ్చాడు. పృథ్వీ షా ఒకసారి రిటైర్మెంట్ గురించి తనతో ఒక ప్రశ్న అడిగాడని.. దానికి నేను సచిన్ టెండూల్కర్తో ఆడానని, అతని కొడుకుతో కూడా ఆడానని బదులిచ్చాను. ఇప్పుడు నీ కొడుకుతోనూ ఆడేసి అప్పుడు రిటైర్ అవుతాను అంటూ చెప్పి నవ్వులు పూయించానని తెలిపాడు. పీయూష్ చావ్లా గురించి మాట్లాడితే, అతని అంతర్జాతీయ కెరీర్ అంత ప్రత్యేకమైనది కాదు. అతను తన కెరీర్లో 3 టెస్టులు, 25 %ాణ×%లు, 7 %ు%20 ఇంటర్నేషనల్ మ్యాచ్లు ఆడాడు. ఈ సమయంలో అతను టెస్టులో 7, వన్డేల్లో 32, టీ20లో 4 వికెట్లు తీశాడు. 2006లో అరంగేట్రం చేసిన పీయూష్ చావ్లా డిసెంబర్ 2012లో ఇంగ్లండ్తో తన చివరి మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత టీమిండియా తరఫున అంతర్జాతీయ మ్యాచ్లు ఆడలేకపోయాడు. అతను 2011 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో భాగమయ్యాడు. పీయూష్ చావ్లా అంతర్జాతీయ కెరీర్ చాలా కాలం క్రితం ముగిసినప్పటికీ, అతను ఇప్పటికీ ఐపీఎల్తో సహా ఇతర దేశవాళీ లీగ్లలో ఆడుతున్నాడు. చావ్లా వయసు 35 ఏళ్లు అయినప్పటికీ అతని ఫిట్నెస్పై పెద్దగా ప్రభావం పడలేదు. ఇటీవల శుభంకర్ మిశ్రా పోడ్కాస్ట్లో, ధోని ముందుగా రిటైర్ అవుతాడా లేదా మీరు రిటైర్ అవుతాడా అని పీయూష్ చావ్లాను ఓ ప్రశ్న అడిగాడు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. ఎంఎస్ ధోని ముందుగా రిటైర్ అవుతాడు. తర్వాత నేను రిటైర్ అవుతాను (నవ్వుతూ). కొంతకాలం క్రితం పృథ్వీ షా నాతో పీసీ భాయ్, రిటైర్మెంట్ ఎప్పుడు అన్నాడు. నేను సచిన్ టెండూల్కర్తో ఆడానని, అతని కొడుకుతో కూడా ఆడానని చెప్పాను. ఇప్పుడు నేను మీతో ఆడుతున్నాను. నీ కొడుకుతోనూ ఆడిన తర్వాత రిటైర్ అవుతాను అంటూ చెప్పానని నవ్వులు పూయించాడు. ఐపీఎల్లో పీయూష్ చావ్లా అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఐపీఎల్ 2023లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతున్నప్పుడు అతను అద్భుత ప్రదర్శన చేశాడు. గత సీజన్లో కూడా అదే జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఇప్పుడు అతను ఏ టీమ్కి వెళ్తాడు అనేది చూడాలి.

ఇండియాలో ఇలా జరగడం మొదటి సారి?

సాధారణంగా టెస్ట్ మ్యాచ్ జరుగుతుంది అంటే చాలు ఇరు జట్లు ఆ మ్యాచ్ ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడం చూస్తూ ఉంటాం. తప్పనిసరిగా ఆ మ్యాచ్ లో విజయం సాధించాలని కోరుకుంటూ ఉంటాయి. అయితే ఒకవేళ ఒక మ్యాచ్లో ఓడిపోయిన తర్వాత మ్యాచ్లో అయినా బాగా రాణించాలని సిరీస్ లో పైచేయి సాధించాలని అనుకుంటూ ఉంటారు. కానీ ఏకైక టెస్ట్ మ్యాచ్ ఉంటే అందులో తప్పక విజయం సాధించాలని పట్టుదల ఇరు జట్లకు ఉంటుంది. అయితే ఇటీవల ఇలాంటి పట్టుదలతోనే ఉన్న న్యూజిలాండ్ ఆఫ్ఘనిస్తాన్ జట్లకు తీవ్ర నిరాశ ఎదురైంది. గ్రేటర్ నోయిడా వేదికగా ఇరుజట్ల మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు చివరికి వర్షార్పణం అయిపోయింది. చివరి రోజు కూడా వర్షం పడటంతో ఎంపైర్లు శుక్రవారం మ్యాచ్ నూ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కనీసం టాస్ కూడా పడకుండానే మ్యాచ్ తుడిచిపెట్టుకుపోయింది అని చెప్పాలి. అయితే మ్యాచ్ జరిగేలా చేయడానికి గ్రౌండ్ సిబ్బంది ఎంతలా శ్రమించిన మైదానం ఆటకు అనుకూలంగా లేకపోవడంతో తొలిరోజు ఆట సాధ్యపడలేదు. డ్రైనేజీ వ్యవస్థ, మైదానాన్ని సిద్ధం చేసే పరికరాలు అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశం గా మారింది. రెండో రోజు నుంచి వర్షం కురవడం తో ఆట రద్దు అవుతూ వచ్చింది. చివరి రోజు శుక్రవారం కూడా వరుణుడు కరుణించక పోవడంతో చివరికి చేసేదేమీ లేక అంపైర్లు మ్యాచ్ రద్దు చేశారు. దీంతో గ్రేటర్ నోయిడా చెత్త రికార్డును మూట పెట్టుకుంది. 1933 నుంచి భారత్ సుదీర్ఘ మ్యాచ్లకు ఆతిథ్యం ఇస్తుంది. 91 ఏళ్లలో కనీసం ఒక్క బంతి కూడా పడకుండా ఓ టెస్ట్ మ్యాచ్ రద్దు అవడం భారత్ లో ఇదే తొలిసారి. ఆసియాలో ఇది రెండో సారి. 1998లో పాక్ వేదికగా పాక్ – జింబాబ్వే మధ్య జరిగిన మూడో టెస్ట్ బంతి పడకుండానే తుడిచి పెట్టుకు పోయింది.

దులీప్ ట్రోఫీలో దుమ్మురేపిన కేఎల్ రాహుల్ ఫ్రెండ్..

దులీప్ ట్రోఫీలో మూడో మ్యాచ్ భారత్ ఎ, ఇండియా డి మధ్య జరుగుతుంది. ఇండియా డి తరఫున ఆడుతున్న దేవదత్ పడిక్కల్ ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లో 124 బంతులు ఎదుర్కొని 15 బౌండరీలతో 92 పరుగులు చేశాడు. కానీ, కేవలం 8 పరుగుల తేడాతో సెంచరీ మిస్సయ్యాడు. అయితే, పడిక్కల్ ఇన్నింగ్స్కు సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. బంగ్లాదేశ్తో జరిగే 2 మ్యాచ్ల టెస్టు సిరీస్ కోసం టీమిండియా సన్నాహాలు ప్రారంభించింది. మరోవైపు దులీప్ ట్రోఫీలో యువ ఆటగాళ్లు తమ సత్తా చాటుతున్నారు. వీరిలో స్టార్ బ్యాట్స్మెన్ దేవదత్ పడిక్కల్ పేరు కూడా ఉంది. ఈ టోర్నీలో పడిక్కల్ వరుసగా రెండో అర్ధ సెంచరీ చేయడం అందరి దృష్టినీ ఆకర్షించింది. దులీప్ ట్రోఫీలో భాగంగా భారత్ ఎ, ఇండియా డి మధ్య మూడో మ్యాచ్ జరుగుతోంది. ఇండియా డి తరఫున ఆడుతున్న దేవదత్ పడిక్కల్ ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లో 124 బంతులు ఎదుర్కొని 15 బౌండరీలతో 92 పరుగులు చేశాడు. కానీ, కేవలం 8 పరుగుల తేడాతో సెంచరీ మిస్సయ్యాడు. అయితే, పడిక్కల్ ఇన్నింగ్స్కు సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఎందుకంటే, ఇండియా డి జట్టుకు పడిక్కల్ తప్ప మరే బ్యాట్స్మెన్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. పడిక్కల్ చేసిన 92 పరుగులే దీనికి ఉదాహరణ. మొత్తం జట్టు కేవలం 183 పరుగులకే ఆలౌటైంది. పడిక్కల్ ఇంత పెద్ద ఇన్నింగ్స్ ఆడకపోతే ఇండియా డి జట్టు పరిస్థితి దయనీయంగా ఉండేది. ఈ మ్యాచ్లో 92 పరుగులతో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన పడిక్కల్.. దులీప్ ట్రోఫీ తొలి రౌండ్లో కూడా హాఫ్ సెంచరీ సాధించాడు. 2021లో అంతర్జాతీయ కెరీర్ను ప్రారంభించిన దేవదత్ పడిక్కల్ శ్రీలంక పర్యటనకు టీ20 జట్టుకు ఎంపికయ్యాడు. ఈ పర్యటనలో అతను రెండు మ్యాచ్లు ఆడే అవకాశం పొంది 38 పరుగులు చేశాడు. అయితే, దీని తర్వాత అతనికి భారత టీ20 జట్టులో చోటు దక్కలేదు. ఈ ఏడాది ప్రారంభంలో ఇంగ్లండ్తో టెస్టు సిరీస్లో ఆడే అవకాశం దేవదత్ పడిక్కల్కు లభించింది. అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న అతను తన తొలి ఇన్నింగ్స్లో 65 పరుగులు చేశాడు. అయితే, ఇప్పుడు బంగ్లాదేశ్తో తొలి టెస్టు మ్యాచ్కు ఎంపిక చేసిన జట్టులో అతనికి చోటు కల్పించలేదు.

క్రికెట్లో అద్భుత దృశ్యం.. ఒకే ఫ్రేమ్ లో 13 మంది ప్లేయర్లు?



ప్రస్తుతం క్రికెట్ కి ఉన్న ఆదరణ ప్రపంచ దేశాలలో మరింత ఎక్కువగా పెరిగిపోతుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే క్రికెట్ ఎంటర్టైన్మెంట్ పొందడానికి అందరూ తెగ ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు అందుకే ప్రపంచ నలుమూలల్లో ఎక్కడ క్రికెట్ మ్యాచ్ జరిగిన..ఆ మ్యాచ్ లో ఎలాంటి ఆసక్తికర ఘటన జరిగిన కూడా అది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది. అయితే క్రికెట్ అంటే జెంటిల్మెన్ గేమ్ అని అంటూ ఉంటారు. కానీ క్రికెట్లో ఎన్నోసార్లు ఫన్నీ ఘటనలు జరుగుతూ ఉంటాయి. ఇక ఇలాంటి ఘటన ఏదైనా జరిగిందంటే అది ఇంటర్నెట్లో వైరల్ గా మారిపోతూ ఉంటుంది అని చెప్పాలి. ఇప్పుడు ఇలాంటి ఒక అరుదైన దృశ్యంకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. సాధారణంగా క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఫీల్డర్లు మైదానం మొత్తం ఫీల్డింగ్ చేయడం చూస్తూ ఉంటాము అన్న విషయం తెలిసిందే. బ్యాట్స్మెన్ కొట్టిన బంతిని ఎక్కడ బౌండరీ పోకుండా ఉండేలా పకడ్బందీగా ఆయా జట్టు కెప్టెన్లు ఫీల్డింగ్ సెట్ చేయడం చూస్తూ ఉంటాం. కానీ ఏకంగా జట్టులో ఉన్న 11 మంది ఆటగాళ్లు కూడా ఏకంగా బ్యాటింగ్ చేస్తున్న ప్లేయర్ నూ రౌండప్ చేసి కన్ఫ్యూజ్ చేయడం లాంటి అరుదైన ఘటనలు అప్పుడప్పుడు క్రికెట్లో జరుగుతూ ఉంటాయి. ఇటీవల ఇలాంటి ఘటన జరిగింది అని చెప్పాలి. ఏకంగా క్రికెట్లో ఒక అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఇంగ్లాండు కౌంటి క్రికెట్లో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి వైరల్ గా మారిపోయింది. ఏకంగా ఒకే ఫ్రేమ్ లో 13 మంది ప్లేయర్లు కనిపించారు. సోమర్ సెట్ పై 252 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన సర్రే టీం 109/9 స్కోర్ వద్ద నిలిచింది. అయితే మూడు నిమిషాల్లో ఆట ముగుస్తుంది అన్న సమయంలో సోమర్ సెట్ బౌలర్ వికెట్ కీపర్ మాత్రమే కాకుండా 9 మంది ఫీల్డర్లనూ కూడా బ్యాట్స్మెన్ చుట్టూ ఉంచాడు ఆ జట్టు కెప్టెన్. దీంతో ఒత్తిడితో సర్రే బ్యాట్స్మెన్ టికెట్ సమర్పించుకున్నాడు. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో సర్రే టీం కి చెందిన ఇద్దరు బ్యాట్స్మెన్లు ఇక సోమర్ సెట్ కు చెందిన 11 మంది ఆటగాళ్లు ఒకే ఫ్రేమలో కనిపించారు.

మణికొండ గణపతులను దర్శించుకున్న కార్తీక్ రెడ్డి.

రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 14 సెప్టెంబర్ 2024 మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తల ఆహ్వానం మణికొండమేరకు బీ.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి శుక్రవారం సాయంత్రం 6 గంటలకు మొదలుకొని అర్థరాత్రి వరకు నెక్నంపూర్, పుప్పాలగూడ, మణికొండలోని అన్ని గణనాయక మండపాలను దర్శనాలతో పాటు పూజాదికాలు గావించి బ్రహ్మోత్తముల ఆశీర్వాదములు గైకొని మనసా వాచా ప్రజలందరూ సుఖ శాంతులతో విరాజిల్లాలని అందులో తమ కుటుంబం కూడా ఉండాలని ఆ దేవ దేవుని ప్రార్థించడం జరిగినదని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ జెసినారు, ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్, పట్లోళ్ల రూపా రెడ్డి, వసంత్ రావు, నవీన్ కుమార్, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, %+% నరేందర్, ఉపేంద్రాణాథ్ రెడ్డి, కీర్తీ లతా గౌడ్, విజయ లక్ష్మి, రాజేంద్ర ప్రసాద్, సందీప్ యాదవ్, శ్రీనాథ్ గౌడ్, కిరణ్ యాలాల, షేక్ ఆరిప్, మళ్ళపురం శ్రీనివాస్, ఉసేన్, శివ ముదిరాజ్, జై, బాలాజీ, ప్రవీణ్, రుద్రపాటి ఉదయ్, తిరుపతి, గోపి సాగర్, కృపాకర్, మోనిష, యువనాయకులు, మహిళా నాయకురాల్లు, అశేష భక్త జను లందరూ పూజలలో పాల్గొని ఆధ్యాత్మికతను పెంపొందించినారు.

అధిక శబ్దాలను వెలువరచే డీజేలు ఉపయోగిస్తే కేసులు నమోదు చేస్తాం

తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.
సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు మాత్రమే తక్కువ డేసిబుల్స్ స్పీకర్లను వినియోగించాలి.
వినాయక నిమజ్జనం లో లేజర్ షో, లేజర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు
జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

ప్రజాబలం దినపత్రిక మెదక్ జిల్లా ప్రతినిధి 14.09.2024ఈ రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు వినాయక చవితి మండపాల నిర్వాహకులకు, పీస్ కమిటి సభ్యులకు సూచించారు. అలాగే నవరాత్రులు దగ్గర పడుతున్నందున నిమజ్జనాల ఊరేగింపు సమయంలో తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల్లో గాని, నిమర్జనం రోజున గానీ అధిక శబ్దాలను వెలువరచే డీజే లను వాడవద్దని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అధిక శబ్దాలను వెలువరచే డీజే ఉపయోగిస్తే, డీజే వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు మాత్రమే తక్కువ డేసిబుల్స్ స్పీకర్లను వినియోగించాలి. అధిక శబ్దాల వల్ల గుండెపోటు వచ్చి చనిపోతున్నారని ఊరేగింపులు ఆనందకర వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. అలాగే ఈ మద్య కాలంలో వినాయక నవరాత్రి ఊరేగింపు సమయంలో వినాయకుడి ముందు అధిక వెళుతురును ఇచ్చే లేజర్ లైట్ షో ఏర్పాటు చేస్తున్నారని వాటివల్ల వినాయకుడి ముందు నృత్యం చేసే వారి కళ్లలోకి ఆ లేజర్ కిరణాలు పడి కళ్ళు పోయే ప్రమాదం ఉన్నదని కావున ఎట్టి పరిస్థితుల్లో లేజర్ షో, లేజర్ లైటింగ్ కి అనుమతి లేదని అలా కాదని ఎవరైనా లేజర్ షో, లేజర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే ఏర్పాటు చేసిన వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కావున పై విషయాలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ వారి సూచనలు పాటించి ఏలాంటి ప్రమాదాలకు గురికాకుండా మండపాల నిర్వాహకులు చూసుకోవాలని, పండగలను ప్రశాంతంగా జరుపుకునేందుకు నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

మహా అన్నదాన కార్యక్రమం

జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 14 జమ్మికుంట పట్టణంలో అంబేద్కర్ కాలనీ విజ్ఞాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గాజుల వసంత చిరంజీవి ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణకు కార్యక్రమం కు జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ కౌన్సిలర్ కొనగంటి శ్రీలత జమ్మికుంట పట్టణ సీఐ రవి ఎస్సై ఆరోగ్యం ప్రజలు అధిక సంఖ్యలో పాలొగొన్నారు. విజ్ఞాన్ యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నప్రసాద వితరణ కార్యక్రమనికి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ గానానాధుడు అందరిని చల్లగా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ విజ్ఞాన్ యూత్ సభ్యులు పాల్గొని కార్యక్రమన్ని విజవంతం చేసారు.

గణేష్ నవరాత్రులు ప్రశాంత నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం..

జిల్లాలో సుమారు 2975 గణేష్ విగ్రహాల ఏర్పాటు
మండపాలన్నింటికి జియో ట్యాగ్.
పెట్రోలింగ్ తో నిరంతర పర్యవేక్షణ
జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

ప్రజాబలం దినపత్రిక – మెదక్ జిల్లా ప్రతినిధి 14.09.2024: ఈ రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని అన్నారు. గణేష్ మండపాల అనుమతులను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే సూచించినామని అందుకు అనుగుణంగా ప్రతి మండపం యొక్క సమగ్ర సమాచారాన్ని ఒక్క క్లిక్ తో అందుబాటులోకి తీసుకువచ్చేలా పరిజ్ఞానాన్ని వాడుతున్నామని జిల్లా వ్యాప్తంగా 2975 వరకు ఈ సంవత్సరం వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. వీటన్నింటికి ఇప్పటికే జియో ట్యాగ్ చేయటం జరిగింది. జియో ట్యాగ్ చేసిన మండపాలను క్లిక్ చేస్తే మండపానికి సంబందించిన పూర్తి వివరాలు అందులో కనిపించేలా చర్యలు చేపట్టారు అంతే కాదు ఆ మండపం వద్దకు ఎలా వెళ్లాలి, ఏదైనా జరిగినప్పుడు త్వరగా ఆ ప్రాంతానికి చేరుకోవాలి అనేది సైతం మ్యాప్ తో సహా కనిపించే విధంగా గూగుల్ మ్యాప్ తో యాప్ ను అనుసంధానించారు . ఏ మండపం వద్దనైనా ఘర్షణ జరిగినట్లుగా సమాచారం వస్తే ఆ మండపం అడ్రస్ వెతకావాల్సిన అవసరం లేకుండా జియో ట్యాగింగ్ ద్వారా కేవలం 5 నుండి 10 నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకోవడం, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఫూట్ పెట్రోలింగ్, పెట్రోలింగ్ వాహనాలతో నిరంతర పర్యవేక్షణ

జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ల పెట్రోలింగ్ వాహనాలు, బ్లూ కోట్స్ వాహనాలతో రాత్రి, పగలు గణేష్ మండపాలతో పాటు అన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ వివరించారు. జిల్లాలో నవరాత్రుల సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రతి మండపం వద్ద విధిగా సిసి కెమెరాలు అమర్చుకునే విధంగా మండపాల నిర్వాహకులలో అవగాహన కల్పించామని అన్నారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలని, గణేష్ నవరాత్రులు, నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం లాంటి సమాచారాన్ని బాధ్యత కలిగిన పౌరులుగా పోలీసులకు తెలియపర్చాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

జిల్లా కోర్టులో ఆన్ లైన్ సిస్టంను ప్రారంభించిన హైకోర్టు జడ్జి.

కరీంనగర్ ప్రజా బలం ప్రతినిది, కరీంనగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాంకేతిక విభాగం (డిజిటైజేషన్) ను రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ శనివారం జిల్లా జడ్జి బి ప్రతిమతో కలిసి ప్రారంభించారు. ఈ ఆన్లైన్ కంప్యూటర్ విధానం ద్వారా అన్ని కోర్టులలో ఉన్న కేసుల రికార్డులను వీటిలో పొందుపర్చనున్నారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ నమోదు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ హైకోర్టు జడ్జికి వీటి పనితీరు గూర్చి వివరించారు. అనంతరం న్యాయమూర్తులతో నిర్వహించిన జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ కు హాజరైన హైకోర్టు జడ్జి సాయంత్రం హైదరాబాద్ కు తిరిగి వెళ్లారు. కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పివి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యవర్గం ,అదనపు జిల్లా న్యాయమూర్తులు, సబ్ జడ్జి, మేజిస్ట్రేట్స్ , జిల్లా కోర్టు పాలనాధికారి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి: గోషామహల్‌లోని గణేష్ మండపానికి విచ్చేసీ గణేష్ పూజ నిర్వహించిన డా॥ ఆర్ వీ రమణ దంపతులు ఎస్.ధన్‌రాజ్ యోగేష్ యాదవ్ లకు గణేష్ మండప నిర్వాహకులు శాలువ కప్పి సన్మానించడం జరిగినది.

స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ మరియు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు బహుమతులు అందజేత

మెదక్ తూప్రాన్ ప్రాజబలం న్యూస్ :–జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ మరియు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తూప్రాన్ మండల స్థాయిలో మూడు రోజులు నిర్వహించిన క్రీడా పోటీల ముగింపు సందర్భంగా ముఖ్య అతిథి జి.యం.ఆర్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ వెంకటరమణ, లక్ష్మణరావు గార్ల చేతుల మీదుగా గెలిపొందిన విధ్యార్థులకు పతకాలు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా జి.యం.ఆర్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ చదువు ఒక్కటే విద్యార్థికి పరమావధి కాదని, విద్యతో పాటు శారీరక, మానసిక ధృఢత్వం ఉన్నప్పుడే ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యం సాధించగలరన్నారు. దీని కోసం క్రీడా నైపుణ్యాన్ని అలవర్చుకోవాలన్నారు. చదువుతోపాటు సమానంగా ఆటలు ఆడటం వల్ల వ్యక్తి చాలా ధృడంగా ఉండటానికి దోహతపడుతుందని మరియు మానసికంగా కూడా ఎంతో ప్రోత్బలం చేకూరుతుందని అలాగే రోజుకు కనీసం ఒక గంట పాటు ఆటలు ఆడటానికి కేటాయించేలా చూసుకోవాలని విధ్యార్థులకు సూచించారు. తదనంతరం గెలిపొందిన విధ్యార్థులకు పతకాలు అందజేసి వారందరినీ అభినందించారు. అనంతరం జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైతే బాగా ఆటలాడుతారో వారు శారీరకంగా మరియు మానసికంగా ధృఢంగా తయారై చదువులో అందరికంటే ముందు స్థానంలో ఉంటారని మరియు జీవితంలో ఎదురయ్యే అనేక ఓటములకు కృంగిపోకుండా క్రీడా స్ఫూర్తితో గెలవడానికి నిరంతరం ప్రయత్నం చేస్తారని సూచించడం జరిగింది. ఆలాగే ముమ్మందు ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే క్రీడా పోటీలకు సహకరిస్తామని తెలియజేసారు. అలాగే ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు జరిగిన క్రీడా పోటీలకు సహకరించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ ను జి. యం.ఆర్ సంస్థ సభ్యులు శాలువాలతో సన్మానించారు.

అనంతరం స్కూల్ గేమ్స్ ఆప్ ఫెడరేషన్ మెదక్ జిల్లా సెక్రెటరీ శ్రీ గంగాల రమేష్ గారు మాట్లాడుతూ మూడు రోజులు జరిగే ఈ క్రీడలను క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకున్నామని మరియు సహకారం అందించిన జి.యం ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ భారతి కోడె మరియు ఈ క్రీడా పోటీలకు మూడు రోజుల పాటు ఫీజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ మరియు వివిధ పాఠశాలల క్రీడాకారులతో కలసి అన్నీ తనై ముందుండి ఈ మండల స్థాయి క్రీడా పోటీలను దిగ్విజయంగా పూర్తి చేసిన ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ పోచంపల్లి హైవేస్ మేనేజర్స్ వెంకటరమణ, లక్ష్మణరావు, జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మురళి, ఎస్.జి.ఎఫ్ జిల్లా సెక్రెటరీ రమేష్,ఫిజికల్ డైరెక్టర్శ్వేత, సరోజినీ, బాలేష్, నవీన్, సూర్య రక్ష ఏ.యస్ ఓ చరణ్, రామక్రిష్ణ మరియు విద్యార్థులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

ప్రజాసేవ కోసమే రాజకీయాలకు వస్తున్నా

పట్టభద్రులకు న్యాయం జరిగేలా పనిచేస్తా కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని ఆశిస్తున్నా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

హుజురాబాద్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 14 రాబోయే పట్టబద్దుల ఎన్నికల్లో తనకు పట్టభద్రులు ఒక్క అవకాశం కల్పించి గెలిపిస్తే సేవచేసి చూపిస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నికల కోసం ఓటర్ల ఎన్ రోల్ కార్యక్రమం మొదలుపెట్టానని, డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు గడిచిన పట్టబద్రులందరూ ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఓట్లు ఉన్న అభ్యర్థి కూడా మరోసారి ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు.నాలుగు జిల్లాల్లో సుమారు 20 లక్షల మంది పట్టబద్రులు ఉన్నారని, కేవలం లక్ష మంది మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకున్నారని మిగతా వారందరూ కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల అభివృద్ధి కోసం తాను గెలిచిన తర్వాత వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను చూసి ఆకర్షితుసుడై కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నానని అన్నారు. యుపిఎస్సి తరహాలోనే టీపీఎస్సీలో కూడా ఖచ్చితమైన జాబ్ క్యాలెండర్ అమలయ్యేలా చూస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా పెండింగ్లో ఉన్న డిఏ గురించి మాట్లాడి అమలయ్యేలా చూస్తానని, ప్రైవేట్ ఉద్యోగులకు కూడా 12 నెలల జీతం ఇచ్చేలా యాజమాన్యాలతో చర్చిస్తానన్నారు. ప్రైవేట్ ఉద్యోగులందరికీ ఆరోగ్య భరోసా ఇప్పించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బకాయిలో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను కూడా ఇప్పించేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానని అన్నారు. దీంతోపాటు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో యూనివర్సిటీల భూములు కబ్జాకు గురయ్యాయని వాటన్నిటిని హైడ్రా తరహాలో తిరిగి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. తను కేవలం సేవాభావంతోనే రాజకీయాలలోకి వస్తున్నానని, 2018 లోనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని గుర్తు చేశారు. ఆ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నానని,ఒకవేళ రాకపోయినా ఇండిపెండెంట్గనైనా పోటీ చేస్తానని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలి.చంద్ర శేఖర్ రెడ్డి, ఐపిఎస్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,మల్టి జోన్ 1

ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..భైంసా మరియు నిర్మల్ లో జరుగు గణపతి నిమజ్జనం సందర్భంగా చంద్ర శేఖర్ రెడ్డి, ఐపిఎస్,ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, మల్టి జోన్ 1 గారు ఈ రోజు నిర్మల్ విచ్చేసిన సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

అధిక సౌండ్ నిచ్చే డీజే లు,పక్క రాష్ట్రాల నుండి వచ్చే డీజె లు పట్టనివ్వొద్దని, మరియు బాణాసంచా కాల్చడం వంటివి చేయకుండా చూడాలన్నారు, లేజర్ లైట్స్ వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి మరియు డి.జె వాహనం పైన పేపర్ ముక్కలు విసిరే మోటార్ నీ వదద్దని ప్రజలకు సూచించారు.ఇట్టి వాటిని వాడితే వారి మీద చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని సూచించారు.

విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలపై మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించ కూడదని ఇట్టి వసాయాని ఉత్సవ కమిటీ నిర్వాహకులకు తెలీజేయాలన్నారు.

రెచ్చగొట్టే నినాదాలు చేయడం,మత స్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడంవంటివి చేయరాదన్నారు. కనులపండుగగా జరుగు గణేష్ నిమజ్జన యాత్రను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరపాలని ఎవరు కూడా ఇతర భక్తులకు కానీ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదని తెపినారు.

ప్రతి విగ్రహం ఉదయంమే బయలు దేరాలని, వాహనాలపై పరిమితికి మించి వెళ్ళకూడదు. ఊరేగింపు సమయంలో కరెంటు తీగలను గమనించి వాహనాన్ని నడపాలి. నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్లేటప్పుడు రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకూదన్నారు. వాహనాలకు తగిన దారి ఉండేలా ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేందుకు ముందస్తు ప్రణాళికతో పోలీస్ అధికారులు అన్ని శాఖల అధికారులతో కలిసి పనిచేయాలని సూచించారు.నిర్మల్ మరియు భైంసా పట్టణంలలో ముఖ్యమైన ప్రాంతాలలో సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం గురుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్లో సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కెమెరాలు సోలార్ తో కూడా పనిచేసేలా ఏర్పాటు చేశామనీ,ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని ఈ సి.సి టివిలు 24ఐ7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటయని, నిమజ్జనం రోజు ఆయా రూట్లలో విద్యుత్ శాఖ, ఆర్ అండ్బీ శాఖల మరియు ఇతర శాఖల సమన్వయంతో నిమజ్జనోత్సవం సాఫీగా సాగేలా చర్యలు చేపట్టామనీ. గణేష్ నిమజ్జనం చేయుటకు భద్రతాపరమైన పూర్తి సన్నాహాలు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ గారితో పాటు, డిఎస్పీ గంగా రెడ్డి, సీఐ లు నవీన్, ప్రవీణ్, రామ కృష్ణ, అశోక్,అర్ ఐ లు శేఖర్, రమేష్,రామ కృష్ణ మరియు ఆర్ఎస్ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

ఎక్కడ వెకిలి చేష్టలు చేసిన ఊరుకునేది లేదు.

కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో పర్యటిస్తే ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తారు. కల్లూరి హరికృష్ణ.

తూప్రాన్, సెప్టెంబర్, 14 ప్రజాబలం న్యూస్ :– కాంగ్రెస్ నాయకులు ఎక్కడ వెకిలి చేష్టలు చేసిన ఊరుకునేది లేదని మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం కన్వీనర్, శివ్వంపేట ఎంపిపి కల్లూరి హరి కృష్ణ హెచ్చరించారు. శుక్రవారం ఉదయం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వీధి రౌడీలా ఉసిగొలుపుతు రెచ్చగొడుతున్నారని అన్నారు. బిఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై జరిగిన దాడి అమానుషమని దాడిని ఖండించారు. పోలీసులు ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకరించారు అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గుండాలు ప్రజాస్వామ్యాన్ని కుని చేసే విధంగా వ్యవహరించడం చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై జరిగిన దాడి విషయంలో పోలీస్ కమిషనర్ కి పిర్యాదు చేయడానికి వెళ్ళిన మహా నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు ప్రజా ప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజలు గమనిస్తున్నారని, మాజీ మంత్రులను అరెస్టు చేసి కేశంపేట్ పోలీస్ స్టేషన్ కు తరలించడం పట్ల తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. రేపు కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో పర్యటిస్తే ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తారని ఏ మొఖం పెట్టుకొని సమాధానం చెప్తారని అన్నారు. జరిగిన సంఘటనలో మాజీ మంత్రి హరీష్ రావు బుజానికి దెబ్బ తగిలి విపరీతమైన నొప్పి రావడం తో ఆసుపత్రికి వెళ్లుతా అంటే పోలీసులు అతిగా ప్రవర్తించడం పై తీవ్రంగా మండి పడ్డారు. ఈ సమావేశంలో తాజా మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, శేఖర్ గౌడ్, సంతోష్, నాగేశ్వరరావు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్న కామెంట్స్

మీకు 15వేలు, 16 వేలు, 18 వేలు

కాకినాడ, సెప్టెంబర్ 14, మీకు 15వేలు, మీకు 15వేలు, మీకు 18వేలు.. సోషల్ మీడియాలో ఇటీవల బాగా పాపులర్ అవుతున్న డైలాగులివి. అమ్మఒడిని తల్లికి వందనంగా మార్చి ఆర్థిక సాయం పెంచి ఇస్తామంటూ ఎన్నిక సమయంలో నిమ్మల రామానాయుడు చెప్పిన మాటలివి. వీటిని వైసీపీ అధినేత జగన్ ఇటీవల బాగా పాపులర్ చేశారు. తన పర్యటనల్లో ఆయన తరచూ ఆ మాటల్ని రిపీట్ చేసేవారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఏపీలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ఊరేగింపుల్లో కూడా ఈ మాటల్ని వైసీపీ కార్యకర్తలు రిపీట్ చేస్తూ సందడి చేశారు. తాజాగా పిఠాపురం పర్యటనలో కూడా జగన్ ఈ మాటలే మళ్లీ చెప్పారు. జనం రియాక్షన్ బాగుండటంతో ఆయన హుషారుగా టీడీపీ నేతల్ని అనుకరించి ఆకట్టుకున్నారు.జగన్ గతంలో కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. కానీ ఈసారి ఆయన హావభావాలు వేరే లెవల్ లో ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేనంత ఉత్సాహంగా ఆయన ఈసారి ఆ డైలాగుల్ని రిపీట్ చేశారు. ప్రెస్ మీట్ లో తన ముందున్న పిల్లల్ని పిలుస్తూ మరీ టీడీపీ నేతల్ని అనుకరించారు. అయితే ఈ అనుకరణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అప్పుడెప్పుడో నిమ్మల రామానాయుడు చెప్పిన మాటలకంటే జగన్ హావభావాలు బాగున్నాయని అంటున్నారు నెటిజన్లు. టీడీపీ మాత్రం జగన్ ని ట్రోల్ చేయడం మొదలు పెట్టింది. ప్రకాశం బ్యారేజ్ ని పడవలు ఢీకొనడాన్ని, జగన్ హావభావాలకు జత చేస్తూ ఆయన వీడియోని టీడీపీ ట్రోల్ చేసింది. దగ్గరకొచ్చేయ్, దగ్గరకొచ్చేయ్.. అంటూ జగన్ చెబుతున్న మాటలకు బోట్లు బ్యారేజ్ దగ్గరకు వస్తున్న వీడియోని జత చేసింది టీడీపీ. టీడీపీకి కౌంటర్ ఇస్తూ జగన్ చేసిన వ్యాఖ్యల్ని తిరిగి ఇలా టార్గెట్ చేసింది. అమ్మఒడి విషయంలో గతంలో వైఎస్ భారతి చేసిన వ్యాఖ్యల్ని మరికొందరు గుర్తు చేస్తూ జగన్ కి కౌంటర్ ఇస్తున్నారు. 2019 ఎన్నికల సమయంలో వైసీపీ తరపున ప్రచారం చేసే సమయంలో జగన్ సతీమణి భారతి కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఇంట్లో ఎంతమంది బిడ్డలుంటే అంతమందికి అమ్మఒడి సాయం అందుతుందన్నారు. ఇప్పుడు జగన్ చేసిన కామెంట్లు వారికే రివర్స్ లో తగులుతున్నాయని టీడీపీ నేతలు అంటున్నారు. మీకు 15వేలు, మీకు 15వేలు అంటూ టీడీపీ నేతల్ని జగన్ ఇమిటేట్ చేసిన తాజా వీడియోని వైసీపీ పెద్దగా పట్టించుకోకపోవడం విశేషం. వైసీపీ అధికారిక సోషల్ మీడియా అకౌంట్లలో ఈ వీడియోని ప్రత్యేకంగా హైలైట్ చేయలేదు. బహుశా టీడీపీ ట్రోలింగ్ మొదలు పెట్టింది కాబట్టి వైసీపీ సైలెంట్ గా ఉండనుకోవాలి. అదే సమయంలో జగన్ వీడియో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కొంతమంది జగన్ హావభావాలకు నెగెటివ్ కామెంట్లు పెడుతున్నారు. అందుకే పిఠాపురం వీడియో విషయంలో వైసీపీ సైలెంట్ గా ఉంది.

గల్ఫ్ కార్మికుల సంక్షేమం పై ఫోకస్

హైదరాబాద్, సెప్టెంబర్ 14, గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేసింది. గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల ఎమ్మెల్యేలు, నేతలతో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, చనిపోయిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని చర్చించారు. ప్రజావాణిలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ వినోద్ ఆధ్వర్యంలో మొత్తం 5 అంశాలపై చర్చించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గల్ఫ్ కార్మికుల కమిటీలో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఈ కమిటీలో సభ్యులుగా నియమించాలని.. ఈ మేరకు జీవో విడుదల చేయాలని సూచించారు.

హైదరాబాద్ ప్రజాభవన్లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణి లో గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసి ప్రజావాణి నిర్వహించడంపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే (ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సెప్టెంబర్ 20 నుంచి గల్ఫ్ కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలలో, కళాశాలలో చదవాలని అనుకునే వారికి 100 శాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుంచి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇచ్చేలా సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గతంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు సైతం రూ. 1 లక్ష ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని ఔఖీఎ సెల్ సూచించింది. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2 , 2014 లేదా ఎప్పటినుంచి తీసుకోవాలనే దానిపై కమిటీలు పలు సూచనలు చేశాయి.గల్ఫ్ లో మృతి చెందిన వేములవాడ నియోజకవర్గానికి చెందిన 2 కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ నుంచి ఎక్స్ గ్రేషియా ఇచ్చామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు భీమా మాదిరి గల్ఫ్ భీమా ఉండాలని పలువురు ఎమ్మెల్యేలు సైతం సూచించారు. ఇటీవల సింగపూర్, మలేషియాలలోని కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పగా.. టీపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ ఇమిగ్రేషన్ 1982 యాక్ట్ లో గల్ఫ్ దేశాల్లో 18 దేశాలు ఉంటాయి. సింగపూర్ లాంటి దేశాలు కూడా గల్ఫ్ కిందకి వస్తాయని కొందరు బదులిచ్చారు.తెలంగాణ లో 150 ట్రేడ్ లైసెన్స్ మన్ పవర్ ఎక్స్‌పోర్ట్ కంపెనీలు ఉన్నాయి. టాంటం, న్యాక్, సెట్విన్ లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలనీ సూచించారు. ఏజెన్సీల పేరుతో మోసం జరుగుతుందని, ఇకపై అలా జరగకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటివరకూ గల్ఫ్ కార్మికులు ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని ఇక్కడికి రప్పించడానికి 7 రోజులకు పైగా పడుతోందని.. కనీసం 48 గంటల్లో డెడ్ బాడీ వచ్చేలా చూడాలని కోరారు. కేరళ రాష్ట్రంలో దేశంలో బెస్ట్ గల్ఫ్ పాలసీ ఉందని, వారి పాలసీని అధ్యయనం చేయాలని సమావేశంలో చర్చించారు.

బఫర్ జోన్ నాలా పేరుతో ప్రజలని భయాభ్రాంతులకు గురి చేస్తున్నా నాంపల్లి ఎమ్మార్వో

సీనా హెూటల్ పక్కన ఉన్న నాలను మూసివేసినారు

సూర్య మహల్ స్లామ్ కోట్ల రూపాయల ప్రాపర్టీ, బేగంబజార్ లో

హౌసింగ్ బోర్డు ప్రాపర్టీ పై నిర్మాణాలు ఎమ్మార్వ్ కు కనిపించడం లేదా

గోశామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్

గోశామహల్ ప్రజాబలం ప్రతినిధి:మూసి పరివాహక ప్రాంతంలో బఫర్ జోన్ నాలా పరిధిలోకి రాకున్నా అనవసరంగా ఇక్కడున్న వందలాది ఇళ్ల యజమానులకు రెవెన్యూ అధికారులు భయాభ్రాంతులకు గురి చేస్తున్నారని ఈ విషయంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ జిల్లా, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలకు ఫిర్యాదు చేస్తామని గోశామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. జంగల్ విఠోభా దేవాలయం పరిసరాల్లో ఉన్న ఇండ్లను ఎలా కులుస్తారని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ వందల ఏళ్ల క్రితం ఇళ్లు కట్టుకున్న ఇళ్లను ఎట్టి పరిస్థితుల్లో కూల్చబోమని కేవలం నిర్మాణ దశలో ఉన్నటువంటి షెడ్లు, ఇళ్లను కూల్చివేస్తామని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే వారం రోజుల క్రితం నాంపల్లి ఎమ్మార్వో, ఇరిగేషన్ అధికారులు పోలీసు బందోబస్తుతో బడేమియా పెట్రోల్ పంపు, ఉస్మాన్ షాహీ , గౌలిగూడ, సీబీఎస్ ప్రాంతాలు బఫర్ జోన్ పరిధిలోకి వస్తాయని రోడ్డు నుంచి 50 మీటర్లు మేరకు తొలగింపులు. చేపడుతామని ఈ ప్రాంతంలో ఉన్న వందలాది ఇళ్ల యజమానులకు అధికారులు చెప్పడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈ ప్రాంతాలు బఫర్ జోన్ పరిధిలోకి రావని కేవలం రెవెన్యూ అధికారులు ఇక్కడున్న ఇంటి య జమానులను భయాభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఎమ్మార్వో గారికి గతంలో ఇక్కడ కొంతమంది బిల్డర్లు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసిన ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కావాలంటే వాటి వివరాలను తాము ఇస్తామని... అంతే కాని పేదల ఇండ్లను కులుస్తామంటే ఊరుకోమని... బిఆర్ఎస్ పార్టీ తరుపున పేద ప్రజలకు అండగా ఉంటామని అన్నారు.జ్ఞాన్ బాగ్ కాలనీ లో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలపై చర్యలు తీసుకోలేదని , బేగంబజార్ లో హౌసింగ్ బోర్డు ప్రాపర్టీ పై నిర్మాణాలు , సూర్య మహల్ స్లామ్ కోట్ల రూపాయల ప్రాపర్టీ ఎమ్మార్వ్ కు కనిపించడం లేదని ఆరోపించారు. సీనా హెూటల్ పక్కన ఉన్న నాలను మూసివేసి , వాటిపై బిల్డింగ్ కట్టిన ఘనత ఈ బిల్డర్ లది అని అన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా , వందేళ్ల గా అక్కడ నివసిస్తున్న ప్రజల పై పడటం భావ్యం కాదన్నారు. ఈ విషయంలో అధికారులు వెనక్కు తగ్గకపోతే , బిఆర్ఎస్ పార్టీ తరుపున పోరాటం చేస్తామన్నారు. అక్రమ బిల్డర్ లకు అధికారులు అండగా ఉంటే , ప్రజల తరపున తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. త్వరలో ఈ విషయమై ఇక్కడి బస్తీవాసులతో కలిసి, హైడ్రా కమిషనర్, కలెక్టర్ ను కలవడం తో పాటు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవనున్నట్లు ఆనంద్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి.

జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 14జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి రెడ్డి శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి ఆహారం తీసుకుని పడుకున్న తర్వాత నిద్రలోనే గుండెపోటు రావడంతో మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్య లు హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొని రాగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు.

గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి.

నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే సత్యనారాయణ

జమ్మికుంట, ప్రజా బలం ప్రతినిధి సెప్టెంబర్ 14జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి ఆహారం తీసుకుని పడుకున్న తర్వాత నిద్రలోనే గుండెపోటు రావడంతో మృతి చెందాడని ఆయన తెలిపారు. కుటుంబ సభ్య లు హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొని రాగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. సమ్మిరెడ్డి మరణ వార్త తెలియగానే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. హుజురాబాద్ నియోజకవర్గం లో సమ్మిరెడ్డికి ఎనలేని గుర్తింపు కలిగిన నేతగా పేరుంది .సమ్మిరెడ్డి మరణ వార్త తెలియగానే ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ శనివారం మధ్యాహ్నం సమ్మిరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం బీసీ శాఖ మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,డిసిసి అధ్యక్షుడు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో సమ్మిరెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి సమ్మిరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అంతకుముందు రాజకీయ పార్టీలకతీతంగా పలువురు రాజకీయ నేతలు సమ్మిరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు .సమ్మిరెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున వెలువడిన కాంగ్రెస్ వాయిస్ పత్రికకు సంపాదకులుగా పనిచేశారు .అలాగే నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి ,దివంగత కాంగ్రెస్ నేత ఎం సత్యనారాయణ రావుకు అనుచరునుగా గుర్తింపు పొందిన సమ్మిరెడ్డి లేని లోటును కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి .

బైక్ దొంగలను పట్టుకున్న, జిల్లా సిసిఎస్, శివంపేట పోలీసులు.

నిందితులపై 17 బైకులు 01 స్కూటీ దొంగతనం కేసులు గుర్తింపు.

ద్విచక్ర వాహనలే లక్ష్యంగా దొంగతనం.

17 బైక్ లు , 01 స్కూటీ స్వాదినం.

సీజ్ చేసిన వాహనాల మొత్తం విలువ రూ. 5,90,000/ నగదు 20,000/- మొత్తం 6,10,000/-

ఇద్దరు నిందితులు రిమాండ్ కు తరలించడం జరిగినది.

జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

ప్రజాబలం దినపత్రిక మెదక్ నియోజకవర్గ%శీ14.09.2024:%మెదక్ జిల్లా శివంపేట పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించి జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. నిందితుడు జల్సాలకు అలవాటుపడి ఇళ్ల ముందర పార్కింగ్ స్థలాల వద్ద, రోడ్ల పక్కన రక్కి చేసి , ద్విచక్ర వాహనాలను గుర్తించి దొంగలిస్తాడు. ఇలా దొంగలించిన వాటిని తక్కువ ధరకు అమ్మడం చేస్తున్నారని గుర్తించాము అని ఎస్పి గారు అన్నారు.

కేసు వివరాలుబీ

శివంపేట ఎస్ఐ కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు నెరస్థులను తమ ఇళ్ల వద్ద అదుపులోకి తీసుకుని జిల్లా సిసిఎస్ టీంమరియు తమ సిబ్బందితో విచారించడం జరిగినదని వారి వివరాలను వెల్లడిస్తూ..

Shivampet
Telangana

మెదక్ జిల్లా శివంపేట మండలం రూప్లా తాండాకి చెందిన నింధితుడు ఏ -1 జర్పుల మోహన్ %ూ/శీ% ధన్ సింగ్, వయస్సు. 26 సంవత్సరాలు, కులం, ఎస్టీ లంబాడా, ఓసీసీ . లేబర్ (ఫ్లవర్ డెకరేషన్), %=/శీ% కొత్తపేట్ గ్రామం రూప్లా తండా శివ్వంపేట మండలం మెదక్ జిల్లా . జల్సాలకు అలవాటుపడి ఇళ్ల ముందర పార్కింగ్ స్థలాల వద్ద, రోడ్ల పక్కన రక్కి చేసి , ద్విచక్ర వాహనాలను గుర్తించి దొంగలిస్తాడు. ఇలా దొంగలించిన వాటిని తక్కువ ధరకు ఏ -2 ఎర్ల నరేష్ స/ఓ చంద్రయ్య, వయస్సు. 27 సంవత్సరాలు, కులం, ముదిరాజ్, %ాఎెఎ%. ప్రైవేట్ ఉద్యోగం, మెదక్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన ర్ /%శీ% రెడ్డిపల్లి గ్రామం అతనికి అమ్మడం చేస్తున్నాడని తెలిపినారు. విచారణలో భాగంగా నింధితుడు శివ్వంపేట, నార్సింగి, మనోహరాబాద్, కుల్చారం, కూకట్పల్లి కేపీహెబ్ , సనత్నగర్ ఏరియాల పరిధిలో మొత్తం 18 చోరీలు చేసినట్టు నిందితుడు అంగీకరించారు. ఇలా గుర్తించిన కేసుల్లో 17 బైక్ లు ఇక స్కూటీ ఉన్నాయని నిందితుడు ఏ -1 జర్పుల మోహన్ %ూ/శీ% ధన్ సింగ్ ఇంటి వద్ద 13 వాహనాలను నిందితుడు ఏ -2 ఎర్ల నరేష్ తండ్రి చంద్రయ్య, దగ్గర స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్కు తరలించినామని అన్నారు.

ఈ కేసుల చేధనలో పని చేసిన తూప్రాన్ డీస్పీ వెంకట రెడ్డి ని, తూప్రాన్ సిఐ రంగ కృష్ణ ని సీసీస్ ఇన్స్పెక్టర్ తిరుమలేశ్ ని, శివంపేట ఎస్.ఐ మహిపాల్ రెడ్డి ని సీసీస్ సిబ్బంది ప్రశాంత్, దత్తు, రాము , చిట్టిబాబు శివంపేట కానిస్టేబుళ్లు గోపాల్, మహేందర్, జాన్, రాజు లను ఎస్పీ అభినందించి రివార్డ్ అందించారు.

నింధితుల వివరాలు :

ఏ -1 జర్పుల మోహన్ స్ /%శీ% ధన్ సింగ్, వయస్సు. 26 సంవత్సరాలు, కులం, ఎస్టీ లంబాడా, ఓసీసీ . లేబర్ (ఫ్లవర్ డెకరేషన్), ర్ /ఓ కొత్తపేట్ గ్రామం రూప్లా తండా శివ్వంపేట మండలం మెదక్ జిల్లా .

ఏ-2 ఎర్ల నరేష్ స/ఓ చంద్రయ్య, వయస్సు. 27 సంవత్సరాలు, కులం, ముదిరాజ్, %ాఎెఎ%. ప్రైవేట్ ఉద్యోగం, %=/శీ% రెడ్డిపల్లి గ్రామం నర్సాపూర్ మండలం మెదక్ జిల్లా

రియల్ ఎస్టేట్ అక్రమ దందులను సృష్టించిన వారిని అరెస్ట్

మెదక్ జిల్లా కోర్టు ముందు హాజరు పరిచిన శంకరంపేట పోలీసులు

జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పీ.ఎస్

ప్రజాబలం దినపత్రిక- శంకరంపేట మెదక్14.09.2024: ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ....రియల్ ఎస్టేట్ ఆగడాల వలన ఎంతోమంది బాధితులు అయిన కేసుల్లో భరోసా కల్పించడానికి పెద్ద శంకరంపేట పోలీసులు నిందితులను ఈరోజు అరెస్ట్ చేసి మెదక్ జిల్లా కోర్టు ముందు హాజరుపరచడం జరిగినది.హైదరాబాదు నుండి పెద్ద శంకరంపేట మండల పరిధిలో భూములు కొనడానికని వచ్చిన వాళ్లను ఇక్కడి రియల్ ఎస్టేట్ వ్యాపారులు మధ్యవర్తులుగా ఉండి రోడ్డు సైడు మెయిన్ బిట్ అమ్మడానికి ఉందని ఫేస్బుక్లో ఫోటోతో ఫోన్ నెంబర్ తో పోస్ట్ చేసి వారు సంప్రదించగా వారికి మెయిన్ రోడ్డు బిట్టు చూయించి ఎక్కువ డబ్బులు తీసుకొని మోసం చేసి రోడ్డు నుంచి దూరంగా ఉన్న వ్యవసాయానికి పనికిరాని నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లోని భూమిని రిజిస్ట్రేషన్ చేసి మోసం చేస్తున్నారు. హైదరాబాద్ లోని కూకట్పల్లి కి చెందిన ఆడం జ్యోతి గారు ఫేస్బుక్లో వారు చేసిన పోస్టుకు రెస్పాండ్ అయి పెద్ద శంకరంపేట లోని పుతులూరు గ్రామ శివారులోని రోడ్డు సైడు బిట్టు అమ్మడానికి ఉన్నదని దాన్ని 31 లక్షల 40 వేల రూపాయలకు మాట్లాడుకుని పెద్ద శంకరంపేట తాసిల్దార్ ఆఫీస్ లో డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ అయిన తర్వాత భూమి దగ్గరికి వెళ్లి చూసేసరికి మోసపోయిన విషయం తెలిసినది అందులో పెద్ద శంకరంపేట పిఎస్ లో ఏడుగురిపై ఫిర్యాదు ఇవ్వగా ఇట్టి ఫిర్యాదును పరిశీలించిన సిబ్బంది %జతీ. చీశీ. 133/2024 ఖ/o 120 దీ%, 406, 420, 417, 506 ర్ /%ష% 34 ఐపీసీ నమోదు చేసి దర్యాప్తు చేసి ఈరోజు నిందితులు అయినటువంటి ఏ -1 చవాన్ సాగర్ స్ /%శీ% దేవిదాస్, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: ఎస్టీ లంబాడా, ఓసీసీ : వ్యాపారం, ర్ /%శీ% ముకుంద నాయక్ తండా కంగ్టి మండలం, సంగారెడ్డి జిల్లా మరియు ఏ -3 జంగం శ్రీనివాస్ ఏ జంగం శ్రీను %ూ/శీ% నాగయ్య, వయస్సు: 52 సంవత్సరాలు, కులం: పద్మశాలి, ఓసీసీ : వ్యాపారం, ర్ /%శీ% శంకరంపేట గ్రామం మరియు మండలం, మెదక్ జిల్లా కోర్టు ముందు హాజరుపరచడం జరిగినది అని తెలిపినారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com